# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 26, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




## శ్రీకృష్ణుని అలంకారంలో సాక్షాత్కరించిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహుడు



2లో...

**-సాయంత్రం పొన్నవాహన సేవలో ఊరేగిన స్వామివారు**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం యాదగిరీశుడు శ్రీకృష్ణుడి అలంకారంలో సాక్షాత్కరించారు. ఈ సందర్భంగా ఉదయం నిత్య ఆరాధనలు నిర్వహించిన అనంతరం

# దేవుడు వరమిచ్చినా..

## సీఎం వరాలకూ తప్పని తీర్మానాల గోల



**గుండాల, ప్రభాతవార్త :** మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసిఆర్ వరాల జల్లులు కురిపించిన నిధులకు తీర్మాల గోలలు తప్పడం లేదు. పార్టీల తారతమ్యం లేకుండా అభివృద్ధి నిధులను మంజూరు చేస్తున్నామని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జూన్ 26,2021న నిర్వహించి బహిరంగ సభలో మాట్లాడుతూ .. గ్రామాల రూపురేఖలు మార్చాలనే బృహత్కర లక్ష్యంతో ప్రతి పంచాయతీకి రూ.25లక్షలు చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీలకు సుమారుగా రూ.105.25 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన జీవో నెంబర్ 302 మేరకు 8 జూలై 2021న రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వు మేరకు యాదాద్రి జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీల్లోని పాలక వర్గాల తీర్మానాల మేరకు అనేక గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశారు. అధికార పార్టీకి భిన్నమైన పార్టీల నుండి ఎన్నికైన సర్పంచ్‌లున్న గ్రామాల్లో తీర్మాణాల గోల

2లో...

**ఏళ్ళు గడిచిపోతున్నా శిలాఫలకాలకే అభివృద్ధి పనులు**

**చోద్యం చూస్తున్న అధికారగణం**

**యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీలకు సుమారుగా రూ.105.25 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన జీవో నెంబర్ 302 మేరకు 8 జూలై 2021న రాష్ట్ర ఛీఫ్ సెక్రటరి ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తరంలో మేరకు యాదాద్రి జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీల్లోని పాలక వర్గాల తీర్మానాల మేరకు అనేక గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశారు. అధికార పార్టీకి భిన్నమైన పార్టీల నుండి ఎన్నికైన సర్పంచ్‌లున్న గ్రామాల్లో తీర్మానాల గోల నేటికీ పరిష్కారానికి నోచుకోక పోవడంతో అనేక గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలకే పరిమితమయ్యాయి.**



# అందని కాస్మోటిక్.. నగదు

**తొమ్మిది మాసాలుగా ఎదురుచూపులు**

**సూర్యాపేట జిల్లాలో 18 కెజిబివిలు**

**నిధులు విడుదల కాలేదంటున్న అధికారులు**


**నడిగూడెం, ప్రభాతవార్త** బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యా సౌకర్యం కల్పించేందుకు గాను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ప్రారంభించారు. 2004లో కేంద్ర ప్రభుత్వం ఈ పాఠశాలలను ప్రవేశపెట్టి ప్రారంభించింది. బడి బయట ఉన్న బాలికలను, మహిళా అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలోని బాలికలకు విద్యా సౌకర్యం కల్పించే నిమిత్తం కెజిబిలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 475 కస్తూరి గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. కొన్ని పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ విద్యను కూడా అమలు చేస్తున్నారు. ఈ పాఠశాలలు క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. డ్రాపౌట్ విద్యార్థులు పాఠశాలల్లో చేరి విజ్ఞానాన్ని



2లో..

## నాణ్యత లేని సీసీ రోడ్డు నిర్మాణం

**-ఇలా రోడ్లు పోస్తే .. అలా పగుళ్ళు వస్తున్నాయి**
**-అధికారుల పర్యవేక్షణ కరువు**
**-ప్రభుత్వ ఆశయానికి గండి**
**-అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ళ**
**-ధనార్జనే ధ్యేయంగా నాసిరకంగా రోడ్లు నిర్మిస్తున్న కాంట్రాక్టర్**



2లో...

**వలిగొండ, ప్రభాతవార్త :** రోడ్లు పోసిన రెండు, మూడు రోజుల్లోనే పగుళ్ళు వచ్చి, బీటలు పడి పడిపోతున్నాయి ఇక్కడ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలు కూడా పట్టణాలలా ఉండాలని పల్లె ప్రగతి పనులకు శ్రీకారం చుట్టి అనేక అభివృద్ధికి



2లో...

## ఉచిత విద్య, వైద్యం అందిస్తాం

**తెలంగాణలోని ప్రతి పేదవాడి తలరాత మారుస్తాం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి**

## పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతా తనిఖీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాల సెంటర్లను ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించారు. కోదాడలోని విఎన్ఆర్,



లలిత, హెరిటేజ్ లాంటి పాల కేంద్రాలలో పాల నమూనాలను సేకరించి అప్పటి కప్పుడు ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ

2లో...

# దేవుడు వరమిచ్చినా..

**(మొదటి పేజీ తరువాయి..)**

శంకుస్థాపనకే పరిమితమయ్యాయి. ముఖ్యమంత్రి వరాల జల్లుతో మంజూరైన నిధులతో తమ ప్రమేయం లేకుండానే అధికార పార్టీకి చెందిన వ్యక్తుల పేరు మీద తీర్మానాలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ అధికారులచే ఒత్తిడి చేయించడంతో అందుకు విపక్షాలు నుండి ఎన్నికైన సర్పంచ్‌లు సదరు వ్యక్తులకు తీర్మాణాలు ఇవ్వడానికి ససేమిరా అంటున్నారు. పార్టీల తారతమ్యం లేకుండా అభివృద్ధి ఛేసే బాధ్యత గల ప్రజాప్రతినిధిగా ఉండి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా ఉత్సవ విగ్రహాలకే పరిమితం అవుతున్నామని, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. సీఎం చేసిన హామీల మేరకు మంజూరైన నిధులతో పనులు చేయవద్దని ఏ జీవోలో ఉందో చెప్పాలంటే ఇంజనీరింగ్ అధికారులతో విపక్షాల ప్రజాప్రతినిధులు ఆందోళనకు దిగుతున్నారు. ఫలితంగా అధికార పార్టీ నేతల మధ్య ఇటు విపక్షాలకు చెందిన సర్పంచ్‌లకు సమన్వయం చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇదే పరిస్థితి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో మరికొన్ని గ్రామపంచాయతీలో నెలకొన్నది. కొంతమంది సర్పంచ్‌లు ఇంజనీరింగ్ అధికారులతో ఒత్తిడి చేయించిన వ్యక్తుల పేరిట తీర్మానాలు ఇవ్వకపోవడంతో దొడ్డిదారిన మండల అభివృద్ధి అధికారి సిఫార్సుతో తీర్మాణాలు చేస్తూ ముఖ్యమంత్రి ప్రకటించిన వరాల జల్లుల పనులను పూర్తి చేయించడానికి ఇంజనీరింగ్ అధికారులు నరకయాతన అనుభవిస్తున్నారు. నిబంధనలను విస్మరిస్తూ దొడ్డిదారిన మండల అభివృద్ధి అధికారితో అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీల తీర్మాణం లేకుండా తీర్మాణాలు చేస్తూ అగ్రిమెంట్లు చేయిస్తున్న వ్యవహారాలపై న్యాయపోరాటాలకు కొంతమంది సర్పంచ్‌లు సన్నద్ధమైనట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా అధికార పార్టీ సానుభూతితో గెలుపొందిన సర్పంచ్‌లు సైతం తమ ప్రమేలం లేకుండానే ఇతర వ్యక్తుల పేర్ల మీద తీర్మాణాలు చేయాలని వచ్చిన ఒత్తిళ్ళకు తలొగ్గకుండా అభివృద్ధి పనులను నిలిపివేశారు. దీంతో గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ కురిపించిన నిధుల వరాలు నేటికి అభివృద్ధి పనులు ముందడుగు వేయక శిలాపాలకాలకే పరిమితమైన సంఘటనల పట్ల ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. గుండాల మండలంలో రామారం గ్రామానికి ముఖ్యమంత్రి వరాల జల్లులు కురిపించిన హామీల్లో భాగంగా సీసీ రోడ్లు నిర్మాణానికి సుమారు రూ. 25లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మంజూరైన నిధులతో ఏఏ వీధిలో సీసీ రోడ్లు నిర్మించాలో స్పష్టంగా పేర్కొంటూ సదరు వ్యక్తుల పేరు మీద తీర్మాణాలు చేసి ఇంజనీరింగ్ అధికారులు ఎస్టిమేషన్‌లు, అగ్రిమెంట్‌లు చేయించిన ఫలితం లేకుండా పోవడంతో నేటికి గ్రామంలో కొన్ని సీసీ రోడ్లు నిర్మాణానికి చేసిన శంకుస్థాపనలు శిలాఫలకాలకే పరిమితం కావడంతో స్థానిక సర్పంచ్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై న్యాయపోరాటం చేసేందుకు సిద్ధం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాజ్యాంగ కల్పించిన అధికారాల మేరకు స్థానిక సంస్థల హక్కులను కాపాడేందుకు దొడ్డిదారి జీవోలను వెతకకుండా పంచాయతీలకు పాలక సభ్యులు తీర్మాణాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏ మేరకు స్పష్టతనిస్తారో వేచి చూడాల్సిందే

# విద్యా సంవత్సరం ముగియవస్తున్నా అందని కాస్మోటిక్ నగదు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ క్రమంలో కెజిబివిల్లో గత కొంత కాలంగా సౌందర్య పోషకాలు(కాస్మోటిక్స్) సంబంధించిన పైకం చెల్లించడం లేదు. 2018-19 సంవత్సరంలో కాస్మోటిక్ కిట్‌ల పంపిణీ ప్రారంబించారు. రెండు సంవత్సరాలు ఈ కిట్‌లను పంపిణీ చేసిన అనంతరం కరోనా వ్యాప్తి చెందడంతో నిర్వహణ ముందుకు సాగడం లేదు. ఈ విద్యా సంవత్సరం జూన్ నుండి నేటి వరకు కాసో ్మటిక్ కిట్స్ పంపిణీ చేయకపోగా నగదు ఇస్తామని చెప్పి నేటికీ విడుదల చేయలేదు. దీంతో బాలికలు తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీతోనే సౌందర్య పోషకాల కిట్‌లను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 18 కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు నడుస్తున్నాయి. వీటిల్లో సుమారు 3 వేలకు పైగా బాలికలు చదువుకుంటున్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహిస్తున్నారు. కొన్ని కెజిబివిలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్మీడియెట్ కోర్సులు కూడా నడుపుతున్నారు. జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభమైంది. తొమ్మిది మాసాలు గడుస్తున్నా నేటికీ కాస్మోటిక్ కిట్‌లు అందకపోవడంతో బాలికలపై ఆర్థిక భారం పడుతుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన బాలికలు కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కాస్మోటిక్ కిట్‌లకు బదులు నగదు ఇస్తామన్న ప్రభుత్వం నేటికీ అమలు చేయడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. దీంతో సబ్బులు, బొట్టు బిళ్లలు, నూనె, దువ్వెనలు, పౌడర్, షాంపూలు తదితర వస్తువులు బాలికలే స్వంతంగా కొనుగోలు చేసుకుంటున్నారు. కిట్‌లకు బదులు నెలకు రూ. 100 నగదు, పది నెలల పాటు చెల్లిస్తామని ప్రభుత్వం, అధికారులు పేర్కొనడంతో బాలికలు ఖాతాలు కూడా తెరిచారు. ఆయా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ల ఆదేశాల మేరకు విదా ్యర్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పేరు మీద సమీప బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయించారు. తొమ్మిది మాసాలుగా సదరు పైకం ఖాతాల్లో జమ కాకపోవడంతో బాలికలు ఎదురుచూస్తున్నారు. నిధులు విడుదల కాగానే విద్యార్థుల్లో ఖాతాల్లో కాస్మోటిక్ పైకం జమ చేసా ్తమని అధికారులు పేర్కొంటున్నారు. ఆయా పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు మాత్రం బాలికల పేరున ఖాతాలు తెరిచామని కాస్మోటిక్ పైకం మాత్రం ఈ విద్యా సంవత్సరం విడుదల కాలేదని అంటున్నారు. మరో రెండు నెలల్లో విద్యా స ంవత్సరం ముగియనుంది. కాసో ్మటిక్ పైకం చెల్లింపులో జాప్యం జరగడం. విద్యా సంవత్సరం ముగియ వస్తున్నందున కాస్మోటిక్ పైకం మంజూరు అవుతాయా అనే సందేహం విద్యార్థుల్లో వ్యక్తమవుతుంది. ప్రభుత్వం స్పందించి వెంటనే కాస్మోటిక్ నగదు మంజూరు చేయాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఉచిత విద్య, వైద్యం అందిస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆలేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మోడీ ప్రభుత్వం వస్తే ఉచిత విద్య వైద్యం అందిస్తాం అని పార్లమెంట్ సభ్యులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు ముందు శక్తికేంద్రం ఇంచార్జి కటకం రాజు ఆద్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి సంజయ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం జైలుకు వెళ్లిన వ్యక్తిని అని 42 వేల కోట్లు ఖర్చు చేసిన మంచినీటిని అందించని వైఫల్య ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 2,40,000 ఇండ్లు కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. పక్క రాష్ట్రంలో 70000 ఇండ్లు పూర్తిచేసి పంపిణీ చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వం అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఇస్తానన్న హామీ నెరవేర్చలేదు అని దేశంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేంద్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ ఇంట్లో నలుగురికి ఉద్యోగాలు తప్ప రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు అని రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇవ్వట్లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్కరి తలపై 1,50,000 అప్పు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు కంపెనీలు రావడం లేదు, కమీషన్లు ఇస్తేనే పెట్టుబడులకు అనుమతి ఇస్తున్నారని తెలిపారు. అప్పుల భారాన్ని మొత్తం ప్రజలపై మోపుతున్నారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బూత్ అద్యక్షులు పులిపా లుపుల మహేష్, ఐలి సందీప్, ఎలాగందుల రవీందర్, బడుగు జహంగీర్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, దాసరి మల్లేశం, జిల్లా అధ్య క్షులు పీవీ శ్యాం సుందర్, మండల అద్యక్షులు దుసరి రాఘవేంద్ర, బందెల సుభాష్, కల్లెం రాజు, సంగు భూపతి, దయ్యాల కుమారస్వామి, బ్రహ్మాచారీ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో కాలిబాటల వల్ల ఎంతో మేలు

## ములుగు జిల్లా డిఎఓ గౌస్ హైదర్

గోవిందరావుపేట ప్రభాతవార్త:

వరిపంటలలో నాటిన రెండు మూడు రోజుల వ్యవధిలో కానీ బాటలు తీయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ములుగు జిల్లా డీఏఓ గౌస్ హైదర్ అన్నారు. శనివారం మండలంలోని ముత్తాపూర్‌గ్రామంలో పలు వరి పంట వ్యవసాయ క్షేత్రాలను గౌస్ హైదర్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఏఓ గౌస్ హైదర్ రైతులతో మాట్లాడుతూ.. పలు సూచనలు, సలహాలు చేశారు. పొలంలో ప్రతి రెండు మీటర్లకు లేదా 20 సెంటీమీటర్లకు కాలిబాటలు తీయడం వల్ల ఎరువులు, పురుగు మందులు పిచికారి తెరలు పోకుండా సులభం అవుతుందన్నారు. సుడిదోమ ఉధృతి నిఆరణకు ఈ కాలి బాటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గాలి సూర్య రష్మి వెలుతురు మొక్కలకు సమృద్ధిగా అందుతుందని తెలిపారు. ఈ సీజన్ వరిలో కండం తోలుచు పురుగు, వరి ఉల్లికొడు ఉధృతి బాగా ఉంది అని దీని నివారణకు కర్భాప్యూరాన్ 3జి గుళికలు ఏకరనికి 10కేజీలు లేదా కర్టాప్‌హైడ్రో క్లోరైడ్ 50 ఎస్‌సి 2జి/లీటర్, ఫోరేట్ 10 కేజీలు ఏకరాంకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులు పిచకారి చేయాలని సూచించారు. వరి పంటలో వచ్చే వివిధ రకాల తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. మండలంలోని రైతులు ఆయిల్ ఫాం మొక్కల సాగుకు ఆసక్తి ఉన్న రైతులు అప్లికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జితేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు గోపాల్‌రెడ్డి, దాదాసింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని అలంకారంలో సాక్షాత్కరించిన యదాద్రి శ్రీ లక్ష్మీనరసింహుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

శ్రీ స్వామివారిని మురళీకృష్ణుడుగా అలంకరించి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఉప ప్రధానార్చకులు, అజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయనీకులు అత్యంత వైభవంగా ఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహ మూర్తి, ఈవో గీత, డీఈఓ దోర్భల భాస్కర శర్మ, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, రఘు, రామ్మోహన్, సురేందర్‌రెడ్డి, వెంకటేశం ఇతర అధికారులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం పొన్నవాహన సేవ నిర్వహజంచారు. ఈ సందర్భంగా అత్యంత వైభవంగా ఊరేగింపు వేడుక జరిపారు. శ్రీకృష్ణుని అలంకారం పొన్నవాహన సేవ విశిష్టతలను ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

# నాణ్యత లేని సీసీ రోడ్డు నిర్మాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

పనులకు పూనుకుంటుంది. పల్లెల్లో మట్టి రోడ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టింది. కానీ వలిగొండలో మాత్రం ప్రభుత్వ లక్ష్యానికి గండి పడిందని స్పష్టంగా చెప్పువచ్చు. వివరాలలోకి వెళితే ... భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి వలిగొండ పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించి పట్టణంలో ఒక్క మట్టి రోడ్డు ఉండకుండా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని ఎంతో శ్రమించి ఇటీవల కోటి రూపాయలు మంజూరు చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఆయన కోరిక మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. సదరు కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా సీసీ రోడ్లు నిర్మాణం నాసిరకంగా చేపడుతున్నారు. నాణ్యతలేని సీసీ రోడ్లు నిర్మించడంతో అధికారులు, కాంట్రాక్టర్‌లు కుమ్మక్కై విషయం వారు చేపట్టిన పనుల ద్వారానే అర్దం పడుతున్నాయి. సీసీ రోడ్లు చూసి ప్రజలు ఏమిటీ ఈ రోడ్లు అని, ఇటీవల వేసిన సీసీ ఇలా పగుళ్ళు వస్తున్నాయని ఆశ్చర్య పోతున్నారు. ఎమ్మెల్యే లక్ష్యం కాంట్రాక్ట్, అధికారుల పుణ్యమా అని నీరుగారిపోయింది. పట్టణంలో ఇటీవల నిర్మించిన ఏ ఒక్క సీసీ రోడ్డు కూడా పగుళ్ళు పట్టకుండా లేవు. వేసిన రెండు, మూడు రోజుల్లోనే పగుళ్ళు పట్టి పెచ్చులు ఊడి, మ్యాన్ హోల్స్ కూలిపోవడం జరుగుతుంది. పట్టణం మొత్తంలో వేస్తున్న సీసీ రోడ్లు అధ్వానంగా నాణ్యత ప్రమాణాలు లేకుండా పోవడానికి కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి దృష్టి సారించి సదరు అధికారులపై చర్యలు తీసుకుని, గుత్తేదారుడిని బ్లాక్ లిస్టులో పెట్టాలని మేధావులు కోరుతున్నారు.

# పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

వాహనం ద్వారా పరీక్షలు నిర్వహించారు. పాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం ప్రత్యేక నమూనాలను హైద్రాబాద్ ల్యాబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా ఆహార భద్రతా అధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పాలను కల్తీ చేసి అమ్మడం చట్ట విరుద్ధమనప్పారు. పాలలో నురగ రావడానికి, కొవ్వు శాతం పెరగడానికి ఎవరైనా తప్పుడు పద్దతులు పాటించకూడదన్నారు. స్వచ్ఛమైన సహజసిద్ధమైన పాలను అమ్మాలని పాల విక్రయ కేంద్రాల వారికి సూచించారు. పాలు, పాల ఉత్పత్తులు ఎవరైనా కల్తీ చేసినట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు. పాలు, పాల ఉత్పత్తులపై ఇతర ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలపై నిఘా నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డ్రైవ్ ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, రతన్‌రావు, విజయ్‌కుమార్, మల్లిఖార్జున్, ఖాజా, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్లు పట్టించుకోని అధికారులు

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:

తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఐఎస్ఐ అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్‌లు అనేకం ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికుడు వెంకన్న శనివారం హైద్రాబాద్‌లోని లోకాయుక్త కార్యాలయంలో పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఎలాంటి అనుమతుల్లేకుండా, నీటిశుద్ధి సక్రమంగా చేయకుండా, నీటి పరీక్షలు జరుపకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తక్షణమే అలాంటి వాటర్‌ప్లాంట్‌లను మూసివేయాలని కోరారు. అనాధికారికంగా ప్లాంట్లు నిర్వహిస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై లోకాయుక్త పిర్యాదును స్వీకరించిందని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటామని పెర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# ధరణి పోర్టల్‌లో తప్పులు సవరించాలి

## - రూ.లక్ష రుణమాఫీ తక్షణమే చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



రైతులు అనేక ఇబ్బందులు పడేందుకు కారణమైన ధరణి పోర్టల్‌లోని తప్పులను సవరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను డిప్యూటీ ఎంఆర్‌వో సుధారాణికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీని తక్షణమే అమలు చేయాలన్నారు. నేటి వరకు రైతులు చెల్లించిన వడ్డీని రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లో అనేకతప్పులు ఉన్నాయని, అనేక మంది రైతులు కాళ్లకు చెప్పులరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, రైతుల గోస పట్టించుకునే నాథుడే లేడన్నారు. రైతులు వారి సమస్య గురించి తహసిల్దార్‌ను అడిగితే ఆర్డీవో అని, ఆర్డీవో ను అడిగితే కలెక్టర్ అని కలెక్టర్‌ను అడిగితే ప్రభుత్వ ఆదేశాలు లేవని అనేక సాకులు చెపుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. కొన్ని బ్యాంకులలో రైతుల పంట సాయం కొరకు ఇచ్చిన రూ.5వేలను కూడా ఇవ్వకుండా రైతులను బ్యాంకర్లు అనేక ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లేశ్వరి, బంటు శ్రీనివాస్, గోవర్ధన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలకుంటతండాను సందర్శించిన జాయింట్ కమీషనర్

తిరుమలగిరి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని చింతలకుంట తండా గ్రామపంచాయితీని జాయింట్ కమీషనర్ నర్సింహులు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. పల్లెప్రకృతివనంలో నాటిన చెట్లు ఎండిపోయినట్లయితే సర్పంచ్, సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు.గ్రామాభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడివో ఉమేష్‌చారి, ఆ గ్రామసర్పంచ్ రవి, పంచాయతీ కార్య దర్శి, సిబ్బంది ఉన్నారు.

# మిషన్ భగీరధ నీరు ఇంటింటికి సరఫరా

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



అన్ని గ్రామాలలో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం సిఎం కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నారని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సమస్య గురించి పరిష్కరించడానికి గాను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆదేశానుసారం గ్రామాలలో తాగునీటి సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ తాగు నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి తక్షణమే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాలలోగల మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలు, పైప్‌లైన్ వేయని ఇండ్లకు వేయాలని, మిషన్ భగీరథ నీరు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్నాటి అంజిరెడ్డి, శాసనాల నాగసైదులు, గల్లా సైదులు, అన్నెం శిరీష కొండారెడ్డి, ఎంపిడివో శాంతకుమారి, ఎంపివో మౌలానా, ఇంట్రా, గ్రిడ్ ఏఈఈ మహేష్, సిద్ధార్ధ, పంచాయితీ కార్యదర్శి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 27న గ్రామాలలో త్రాగునీటి సమస్యలపై సమీక్షా సమావేశం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గ్రామాలలో మెరుగైన తాగునీటి సరఫరాకై ఈనెల 27న ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ పనుల్లో సమస్యలు, రాబోవు వేసవి దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉప కార్య నిర్వహక ఇంజనీర్(ఇంట్రా, గ్రిడ్), సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇంట్రా, గ్రిడ్), పంచాయితీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# కుక్కల బెడదను నివారించాలి


హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మున్సిపాల్టీపరిధిలోని అన్ని వార్డులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వెంటనే వాటిని నివారించాలని జన చైతన్య ట్రస్ట్ సభ్యులు కోరారు. శనివారం ఈ విషయమై మున్సిపల్ మేనేజర్‌కు ట్రస్ట్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని 5వ వార్డులో పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నందున వారిపై వీధికుక్కలు దాడి చేస్తాయేమోనని విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. కుక్కల వలన ప్రమాదం జరిగినపుడు హడావుడి చేయడం కంటే ముందు జాగ్రత్త చర్యగా వీధికుక్కలను పట్టి వాటి నుండి విముక్తి కల్పించాలని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కుక్కలను పట్టించి నిర్మానుష్య ప్రదేశంలో వదిలిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య ఫౌండర్ వంశీ, అధ్యక్షుడు పారా సాయి, ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్, బివి మెడికల్ శ్రీపతి, వెంకీ, రమేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుండే కుటుంబ విలువలను తెలుసుకోవాలి

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



విద్యార్థులు చిన్నతనం నుంచి కుటుంబం విలువలను వాటి గౌరవాన్ని తెలుసుకొని ఉండాలని ప్రిన్సిపాల్ పోసానివెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఫ్యామిలీ గ్లోరీ (కుటుంబ కీర్తి) అనే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సంబంధాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజ చేసి దీవెనలు తీసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులకు జ్ఞాపికలను, బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌లు ప్రేమ్ సాగర్, శ్రీనివాసరెడ్డి, సౌజన్య, సంధ్య, ఏవో వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, అభిషేకములు, సహస్రనామఅర్చనలు, విష్ణుసహస్రనామ పారాయణములు, హారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాథుని నర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

# అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం

దేవరకొండ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎంపిపి నల్లగాసు జానుయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని జర్పులతండా గ్రామ పంచాయితీలో శుక్రవారం జరిగిన కంటివెలుగు కార్యక్రమంలో సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకపోవడంపట్ల శనివారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి జాను యాదవ్ ప్రోటోకాల్ విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై హెల్త్ సూపర్వైజర్ చారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయలను ప్రశ్నించారు. గ్రామాలలో ప్రోటోకాల్ పాటించకుండా పభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలో జరిగే కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సొంత నిర్ణయాలతో ఒంటెద్దు పోకడతో వెళుతున్నారని , అలాంటప్పుడు ఎంపిపి ఎందుకని మండల సంబందిత అధికారులపై మండిపడ్డారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదన్నారు. మండల సంబందిత అధికారులు తీరు మార్చుకోకపోతే ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపిపి నల్లగాసు జాను యాదవ్ హెచ్చరించారు.

# పంట సాగులో వచ్చే కాండం తొలుచు పురుగు నివారణపై రైతులకు అవగాహన

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో వరి పండించే రైతులు పంట సాగులో కాండం తొలుచుపురుగు, ఆకుచుట్టు పురుగుల నివారణకుకోరమాండల్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్, గరిడేపల్లి మండలం కాచవారిగూడెంలో శనివారం రైతులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. కోరమాండల్ జోనల్ మేనేజర్ రమేష్‌బాబు మాట్లాడుతూ వరిపంట సాగుచేసే రైతులు కాండం తొలుగు పురుగు, ఆకుచుట్టు పురుగు నివారణకు కోరమాండల్ ఇంటరేష్నషనల్‌వారి హార్వింత అనే ఉత్పత్తి వాడటం ద్వారా వాటిని నియంత్రించవచ్చునని అన్నారు. హార్వింతను వాడిన రైతులు మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, డీలర్స్, రైతులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

*తుంగతుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్యలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు ఎంపీటీసీ చెరకు సృజన పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజలతో పాటు బాటసారుల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గోపగాని రమేష్‌గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, రమేస్‌గౌడ్, దీప్లా నాయక్, దుర్గయ్య, యాదగిరి, వీరబోయిన రాములు, లింగయ్య, వీరయ్య, శ్రీహరి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి ఐదు కోట్ల మంజూరు పట్ల హర్షం

*అర్వపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున ఐదు కోట్లు మంజూరు జీఓ విడుదల చేయడం పట్ల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఐదు కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు జీఓను ప్రభుత్వం విడుదల చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులలో ఆనందోత్సవాలు వెల్లు విరిసాయి. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచులు బైరబోయిన సునీత రామలింగయ్య, పుప్పాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గానుబండ గ్రామపంచాయితీని తనిఖీ చేసిన రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్

*తుంగతుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గానుబండ గ్రామపంచాయితీని శనివారం రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్ నరసింహులు సందర్శించారు. ఈ మేరకు కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయితీలో పల్లె ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. ఈ మేరకు పల్లె ప్రకృతి వనం, వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్డు, నర్సరీలను స్వయంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేషనల్ పంచాయితీరాజ్ అవార్డు పొందిన గ్రామపంచాయితీలకు నిధులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎన్నికైన గ్రామపంచాయితీలను స్వయంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య,మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీమ్‌సింగ్, పంచాయితీ కార్యదర్శి కృష్ణలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాయంలో దేవాలయ అభివృద్ధికి మహర్దశ: ఎమ్మెల్యే కిషోర్

*అర్వపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



ప్రభుత్వ హాయంలో దేవాలయాల అభివృద్ధికి మహర్దశ అని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం శాలిగౌరారం నుండి సూర్యాపేటకు వెళ్తున్న ఆయనకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు భారీగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేవాలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

*అర్వపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ క్షేత్రంలో శనివారం జనగామ జిల్లా మున్సిపల్ చైర్మన్ పోకల జమున ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని తొలిక్షేత్రం అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ దేవాలయం అని అభివర్ణించారు. అనంతరం క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోకల జమునను శాలువాతో సన్మానించారు.

## విద్యుత్ ఉద్యోగుల నిరసన

*అర్వపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



విద్యుత్ సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులందరికీ ఏప్రిల్ 2022 నుండి రావాల్సిన పీఆర్సీని ఇవ్వకపోవడంతో విద్యుత్ ఉద్యోగులు శనివారం డివిజనల్ సెక్రెటరీ ఎండి రషీద్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగార్జున, వీరభద్రం, సబ్ ఇంజనీర్ గిరిబాబు, ఎం. జోయల్, ఎల్. వెంకటేశ్వర్లు, జి శ్యాంసుందర్‌రెడ్డి, మండల విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థల పరిశీలన

*మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని మాల కులస్థులకు స్మశానవాటికకు స్థలం పరిశీలన చేసినట్లు మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వారికి ఉన్న స్మశానవాటిక పూర్తిగా నిండిపోయి నీళ్ల ఊరుతుండటంతో కులపెద్దల విజ్ఞప్తి మేరకు స్మశానవాటిక కోసం గ్రామంలో స్థలాన్ని పరిశీలన చేయడం జరిగిందని, ఆ స్థలాన్ని స్మశానవాటికకు అనువుగా చదును చేసి చుట్టూ ప్రహరీగోడ నిర్మించి నీటి వసతి ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో వారికి స్మశానవాటిక పూర్తిస్థాయిలో అందుబాటులో తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిలు, ఆంతోని, శ్రీను, గురవయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర దేవాలయంలో బహిరంగ వేలం

*వేములపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో తేది 05.03.2023 నుండి 8.03.2023 వరకు జరిగే జాతరలో కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర ప్రసాదం అమ్మకం హక్కు పొందేందుకు శనివారం దేవాలయం ప్రాంగణంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు ఈ పాటలో పలువురు పాల్గొనగా సూర్యాపేటకు చెందిన గాలి కృష్ణ కొబ్బరికాయల వేలంపాట రూ.60వేలు, లడ్డు పులిహోర ప్రసాదం వేలంపాట రూ35,000లకు దక్కించుకున్నారు. అదేవిధంగా 766/2 సర్వేనెంబర్‌లోని 4-08 విస్తీర్ణం గల అగ్నిగుండాల మెట్ట భూమికొలు వేలంపాట వేయగా ఆమనగల్లు గ్రామానికి చెందిన పెరుమళ్ల అమృతయ్య రూ.97వేలకు దక్కించుకున్నాడు. మిగిలిన భూములకు జాతర వరకు వేలంపాట నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయశాఖ మిర్యాలగూడ ఇన్‌స్పెక్టర్ ఇ.రమేష్, ఇన్‌చార్జ్ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ్యశాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మద్దెబోయిన వెంకన్న, ఆలయ అర్చకులు సతీష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా మేకల వెంకన్న

*వేములపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడిగా మేకల వెంకన్న జ్యోతిర్మయి నియమితులైయ్యారు. ఆయనతో దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు గా నీరుడు అంజయ్య, బంటు వెంకన్న, మెరుగు సంధ్య సురేష్, మాదపల్లి జయమ్మశేఖర్‌రెడ్డి, చిర్రబోయిన సతీష్, రెంటాల మణికంఠలను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మేకల వెంకన్నజ్యోతిర్మయి మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కనుసన్నల్లో అత్యంత మహిమలు కలిగి భక్తులు కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారం చేసే రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మండల గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల సలహాలు సూచనలు పాటిస్తూ దాతల సహకారంతో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## డబల్‌బెడ్ రూం ఇండ్ల పంపిణీలో దివ్యాంగులకు న్యాయం చేయాలి

*వేములపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో నిర్మించిన డబల్‌బెడ్‌రూం



ఇండ్ల పంపిణీలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలని శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట దివ్యాంగులు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ డబల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో ఒక్క దివ్యాంగునికి పేరు లేకపోవడం దురదృష్టకరమని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెబుతుండగా డబల్‌బెడ్‌రూం ఇళ్లలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో తీసుకరావడం జరిగిందన్నారు. అధికారులు దివ్యాంగులకు ఒక్క ఇల్లు కూడా కెటాయించకపోవడం శోచనీయమన్నారు. దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేసి ఇండ్లు కెటాయించాలన్నారు. అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి దివ్యాంగుల కారింగుల నాగరాజు, కొమ్మనబోయిన లింగయ్య, పాక హరీష్, ఉగ్గిడి పోలురాజు, అరూరు రవి, రేకల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

నిడమనూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విద్యుత్ జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో శాంతియుత వాతావరణంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం పలువురు జెఎసి నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సి గడువు ముగిసి 11 నెలలు గడిచినా విద్యుత్ సంస్థల మేనేజ్‌మెంట్ పిఆర్‌సి ప్రకటించలేదని, ఉద్యోగులు అభద్రతా భావాలకు గురవుతున్నారని, వెంటనే పిఆర్‌సిని ప్రకటించాలని లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సబ్ ఇంజనీర్ జానయ్య, ఎఎల్ఎం సోమశేఖర్, ఎల్‌డిసి సురేష్, జెఎల్ఎం హరికృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లెంకలపల్లిలో నెలకొన్న విషాదఛాయలు

మర్రిగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మానే శోభన్‌బాబు కుమార్తె సంకీర్తన శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. సంకీర్తన మృతి పట్ల పలువురు నాయకులు, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శోభన్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కాగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంకీర్తన మృతికి సంతాపం తెలిపారు. రూ. 30 వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కనగల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన అద్దంకి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ వెంకటమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతు రాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుట్టి వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ అయితగోని వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు సీత నాగరాజు, సత్తయ్య, అయితగోని మల్లేష్, పగిడిమర్రి రాములు, గడగొట్టి పెద్దలు, కన్నెబోయిన శంకర్, ఇటికాల రాము, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## కంటి అద్దాల పంపిణీ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి సరైన వైద్యం, కళ్ళ అద్దాలు, మందులు, అవసరమైన వారికి శస్త్ర చికిత్స కూడా చేయడానికి ప్రవేశపెట్టిన బృహత్తర కార్యక్రమం కంటి వెలుగు అని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్లా బాలకృష్ణ అన్నారు. శనివారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గుర్తించిన వారికి కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ నిర్మల, ఆశా వర్కర్లు, స్థానికులు చీర యాదయ్య, కోటి, కంకల సతీష్, రంగ నర్సయ్య, చెదురువెల్లి రమేశ్, కట్ట నర్సింహ్మా, వనం అంజమ్మ, మోత్కూరు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వద్దు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ పరిధిలోని కిష్టాపురం గ్రామంలో గాలి, నీరు, భూమిని కలుషితం చేసే అత్యంత ప్రమాదకరమైన ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ ఫార్మా కంపెనీ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో మునుగోడు, చిట్యాల, నారాయణపురం మండలాలకు చెందిన అఖిలపక్ష రాజకీయ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంలో సాగు, తాగు నీటి కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తుంటే మరొక పక్క ప్రజలకు హాని చేసే ఫార్మా కంపెనీలకు ఈ ప్రాంతంలో అవకాశం ఇవ్వడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీ యాజమాన్యాలు ఇచ్చే డబ్బులకు ఆశపడి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎలాంటి సర్వేలు చేయకుండా ఇష్టారీతిన ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆరోపించారు. ప్రజలు వ్యతిరేకించే ఫార్మా కంపెనీ ఈ ప్రాంతంలో నెలకొల్పితే పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, జాజుల అంజయ్య, పోలగోని సైదులుగౌడ్, బొల్గూరి లింగయ్య, బొడ్డు నాగమణి, మిర్యాల వెంకన్న, గురిజా రామచంద్రం, తాటికొండ సైదులు, రవీందర్, పగిళ్ల భిక్షం, బొజ్జ శ్రీనివాస్, పంతంగి స్వామి, సత్యనారాయణ, మారగోని అంజయ్య, బోయ సతీష్, నందిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

హైదరాబాద్ నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బిటెక్ విద్యార్థి నవీన్‌ను దారుణంగా హత్య చేసి శరీర భాగాలను వేరే చేసిన హరిహరను, కాకతీయ మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన సైఫ్‌ను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నేతలు పాలడుగు నాగార్జున, పందులు సైదులు, బకరం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పెద్ద గడియారం చౌరస్తాలో కాకతీయ మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన సైఫ్, ఎంజియు బిటెక్ విద్యార్థి నవీన్‌ను ప్రేమ వ్యవహారంతో హత్య చేసిన హరిహర కిరాతకాలను నిరసిస్తూ ఐక్య విద్యార్థి యువజన సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి నేతలు వెళ్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ క్రమంలో నాయకులను అరెస్టు చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి 45 రోజుల్లోపు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల రిజిస్ట్రార్లు, ప్రిన్సిపల్ల నిర్లక్ష్యమే అఘాయిత్యాలకు కారణమవుతుందన్నారు. ఉన్మాదులను కట్టడి చేయడంలో వారు ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి సాగర్, కట్టెల శివకుమార్, అయితగోని జనార్ధన్‌గౌడ్, కొండేటి మురళి, కట్ట వినయ్, గాదె నర్సింహ, బొల్లు రవీందర్, కొంపెల్లి రాము, బొల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో విఫలమైన తెలంగాణ ప్రభుత్వం

### శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేక నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బ ందులకు గురవుతున్నారని, పాలనా పరంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు మహబూబ్ నగర్ పార్లమెంటు ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శక్తి కేంద్రంలో గల 165,166,167 గల బూత్‌లలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. రాజ్యాంగ, మహిళా, రైతు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అమలు చేసి అందరినీ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేకపోయారని ఆయన అన్నారు. యువకులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని, పేద వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు పెన్షన్లు, డబల్ బెడ్ రూం ఇళ్ళు, 3 ఎకరాల స్థలం అన్నీ అంది ద్రాక్షగా మారాయని అన్నారు. రైతులకు రైతు బంధు ఇవ్వకుండా, రుణమాఫీలు చేయకుండా వారిని మోసం





చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, దళిత బంధు పేర మరోమారు ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నారని, అంతే కాకుండా పక్క దేశం పాకిస్థాన్ కూడా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, శత్రుదేశ ప్రజలు కూడా కోరుకునే శక్తివంతమైన నాయకత్వం మోడీదే నని ఆయన అన్నారు. ఎన్నో విపత్కర పరిస్థితుల్లో కూడా దేశాన్ని ముందంజలో నడుపుతున్న శక్తివంతమైన నాయకుడని, ఎన్నో ప్రాజెక్టులను ఆయన పూర్తి చేస్తున్నారని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ వందే భారత్ రైళ్ళ ప్రాజెక్టు, కరోనా టీకాలు, మందులు, జాతీయ రహదారుల అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆయన చేపడు తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, పేదలు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలను అంద జేస్తున్నారని అన్నారు. ఫ్రాన్స్ లాంటి దేశాలు, బిల్‌గేట్స్ లాంటి వ్యక్తులు మోడీ గారిని, భారతదేశాన్ని అభినందించకతప్పలేదని, ఎన్ని కలకు ముందు ఇచ్చే కేసీఆర్ హామీలను నమ్మొద్దని, మోడ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వనం శంకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నడింపల్లి శ్రవణ్, వనం వెంకటేశ్, తోటకూరి లింగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, ఈటెల మల్లికార్జున్, పాల్వాయి భాస్కర్ రావు, అధ్యక్షుడు బి.శంకర్, కల్లూరి కార్తికేయ, చిక్కుల చందు, బొడ్డుపల్లి మహేశ్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన చిన్నలచ్చి స్వామి కుమారుడు హేమేందర్ అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్స చేయించుకోడానికి ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను సహాయం చేయాలని కోరగా ఆయన రూ.1.5 లక్షల ఎల్‌ఓసి చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయించి శనివారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో స్వామి కుటుంబానికి అందజేశారు. ఆయన చేసిన సహాయానికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఐజీ వీడియో కాన్ఫరెన్స్

**సూర్యాపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**




మల్టీ జోన్ పరిధిలో గల జిల్లాలు కమిషనర్ల అధికారులతో రహదారి ప్రమాదాల నివారణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష శుక్రవారం మల్టీ జోన్ ఐజీ షహనవాజ్ ఖాసీం నిర్వహించారు. ఒక పనిని లక్ష్యంగా చేసుకొని నిత్యం పర్యవేక్షణ చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఐజీ అన్నారు. కాన్ఫరెన్స్ కార్యక్రమానికి డీఎస్పీలు, సంబంధిత అధికారులతో కలిసి హాజ రైన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అనంతరం వారు మాట్లాడారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి సిబ్బంది అనుక్షణం పని చేస్తున్నారని, ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రమాదాలకు సంబంధించిన కారణాలను గుర్తించి మళ్లీ ప్రమాదం జరగకుండా చర్యలు చేపడుతున్నారని సంబంధిత అధికారులతో సమన్వతో పనిచేస్తున్నామని వివరించారు. సైన్ బోర్డ్, లైటింగ్, పొదలు తొలగించడం, ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో ఎస్పీ వెంట డీఎస్పీలు నాగభూషణం, రవి, వెంకటేశ్వర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు ఆంజనేయులు, రాజశేఖర్, ప్రసాద్, రోడ్డు సేఫ్టీ టీమ్, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

**సూర్యాపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



గత వారం రోజులలో 5వ వార్డు దురాజ్‌పల్లిలో, 25వ వార్డు సీతారాంపురం, 43వ వార్డు నెహ్రూ నగర్‌లో బీజేపీ దిమ్మలను కూల్చడం జరిగింది. 45వ వార్డులో బీజేపీ దిమ్మె కడుతుంటే ఆ వార్డు కౌన్సిలర్ భర్త గండూరి కృపాకర్ అడ్డుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేస్తే అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయకుండా తిరిగి బీజేపీ నాయకుల పైనే పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో మా నాయకులు సంకినేనికి వస్తున్న స్పందన చూసి రాజకీయంగా ఓర్వలేక భారతీయ జనతా పార్టీ దిమ్మలను కూల్చి వేసి బీజేపీ నాయకులపైన అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. అందువలన శనివారం బీజేపీ దిమ్మెలు కూల్చిన ఘటనపై వెంటనే విచారణ చేసి కూలగొట్టిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారంఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యని ర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు,లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పెద్దమునిగల్‌లో న్యాయ సేవా శిబిరం

**దేవరకొండ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**

జిల్లా,మండల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో నేడు నేరేడుగొమ్ము , పెద్ద మునిగల్ గ్రామంలో ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించేందుకు న్యాయ సేవాశిరాన్ని ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ రమాశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ హైకోర్టు జడ్జి పి.నవీన్ రావు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్‌జడ్జి కె.లక్ష్మణ్, న్యాయమూర్తి బిఎస్ జగ్జీవన్‌కుమార్, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా పోలీస్ సూపరింటెంట్ అపూర్వరావు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన దర్గా ఉర్సు ఉత్సవాలు

**.... గంధం సమర్పణ, ప్రత్యేక పూజలు**

**.....మత సామరస్యానికి ప్రతీకగా దర్గా ఉత్సవాలు**

**చింతపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**





చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలోని హజ్రత్ ఇందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ ప్రథమ ఉత్సవాలు శనివారం అంగరంగవైభంగా జరిగాయి. మత సామరస్యాలకు అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు మండల ప్రజలు పాల్గొన్నారు.శనివారంనుండి ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు 27వ తేది వరకు ఉంటాయని కమిటి సభ్యులు తెలిపారు. గోడుకొండ్ల గ్రామంలో గంధం దట్టీలతో ఊరేగింపుగా వెళ్లి,శనివారం తెల్లవారుజామున స్వామివారికి గంధం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంధం ఊరేగింపు తిలకించడానికి పలు మండలాలనుండి ప్రజలు భారీగా తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం తగిన మౌలిక వసతులు కల్పించినట్టు దర్గానిర్వాహకులు, పెద్దలు ఎండి రజియా ఖలీల్ తెలిపారు.ఆదివారం మహాన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.అదేవిధంగా భక్తుల కందూర్లు (న్యాజులు) మొక్కుబడులు,27 సోమవారం దీపారాధనలు(చిరాకులు) కార్యక్రమం జరుగుతాయని దర్గా కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు షేక్ షుకూర్, సూర్ జంగయ్య, సూర్ సత్తయ్య, ముజావర్లు యండి,యూసుఫ్, యండి ఖలీల్ బేగ్, యండి రఫీక్ ,గోపి , దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిస్తే సహించం..

**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించడానికి అధికారులు వస్తే సహించబోమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కాకి అజయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాకి అజయ్ మాట్లాడుతూ కరెంటు ఎప్పుడు వస్తుందో,ఎప్పుడు పోతుందో ఎస్ఈ స్థాయి అధికారికి కూడా తెలియని పరిస్థితి. గతంలో కరెంట్ కావాలంటే లైన్‌మెన్, ఏఈ,డీఈ స్థాయి అధికారులకు ఫోన్ చేసి మా ఊళ్లో పెద్ద మనిషి చనిపోయాడు. అంత్యక్రియల సందర్భంగా స్నానంచేయడానికి పావుగంట, అరగంటలో కరెంట్ ఇవ్వమంటే ఇచ్చేవారు. ఇపుడు సబ్‌స్టేషన్‌కు హైదరాబాద్‌నుండి మెసేజ్ వస్తే తప్ప కరెంట్ ఇవ్వలేని పరిస్థితి. మనిషి చచ్చినా, బతికినా ఊరు తగలబడుతున్నా కరెంట్ ఇచ్చే అధికారం కిందిస్థాయి ఉద్యోగులకు లేదు. ఎవరైనా స్పందించి ఇస్తే వారి ఉద్యోగానికి కష్టాలు వచ్చినట్లే.. కనురెప్పపాటు కరెంటు పోదు. 24 గంటలు మూడు ఫేసుల కరెంటు వ్యవసాయానికి ఉచితంగా ఇస్తామనే ప్రకటనలు ఏమయ్యాయి. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో చెప్పలేని అధికారులు ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలని అంటున్నారు. ఆడలేక మద్దెలఓడు అన్నట్లు ఉంది ప్రభుత్వం తీరు. యాసంగి వ్యవసాయ సీజన్ ముగుస్తుంది. అన్ని పెట్టుబడులు పెట్టి పంట పొట్ట దశలో స్టార్టర్లు తొలగించాలి లేకపోతే మేమే తొలగిస్తాం అనిచేసే ప్రకటనలను ఖండిస్తున్నాం. రికార్డ్ స్థాయిలో వరినాట్లు వేశారని ఒక పక్కన మంత్రులు, అధికారులు ప్రకటనలు చేస్తూనేఇంకోపక్కన స్టార్టర్లు పీకుతాం అనడం సరైందికాదు. వ్యవసాయంలో నూతన వరవడి మొదలై కరెంట్ మోటార్లు,పివిసి పైపులు, ఆటోమేటిక్ స్టార్టర్లు వచ్చినాక రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తున్నారు. అలాంటి వరవడిలో వచ్చిన ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలనడం అవివేకమే. అందుకే సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. అలాగే గుడ్డిగా, మొండిగా ముందుకు వస్తే రైతాంగ ప్రతిఘటనను ఎదుర్కోవలసి వస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లానాయకులు కాకి అజయ్ హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మేకల నాగేశ్వరరావు, గురవయ్య, వీరయ్య, పెద్ద నాగేశ్వరరావు, ప్రభు, సైదులు, నాగయ్య, రాజు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



విద్యార్థులే అధికారులు,ఉపాధ్యాయులై పాఠశాల నిర్వహణలో, విద్యావిషయాలలో ,పరిపాలనా దక్షతలో ఉన్న సాధక బాధకాలను తెలుసు కునే అవకాశం స్వపరిపాలనా దినోత్సవం అని అన్నారు స్ఫూర్తి విద్యాలయ చైర్మన్ సాగి శైలేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు వంగాల శ్రీనివాస్ రెడ్డిలు.శనివారం మండలంలోని నెమ్మాని గ్రామంలో ఉన్న స్ఫూర్తి విద్యాలయంలో స్వపరిపాలనా దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులై, అధికారులై, ప్రజా ప్రతినిధులై తమ తోటి విద్యార్థులకు బోధించడం, వారి వారి హోదాలకు తగినట్లుగా వారి బాధ్యతలను నిర్వహించడంతో పాఠశాల వాతావరణం అంతా ఎంతో ఆహ్లాదకరంగా మారింది.కలెక్టర్‌గా గౌతం, డిప్యూటీ కలెక్టర్‌గా ఉపాస్య, ఎంపిడిఓగా వైభవ్, డిఈఓగా నాగచైతన్య, ఎమ్మార్వోగా శివమణి, ఆర్డీఓగా సుశాంత్, ఎంఈఓ యశ్వంత్, ఎంపిపిగా రోహిత్, ప్రధానో పాధ్యాయులుగా సాత్విక్, పాఠశాల చైర్మన్‌గా రోహిత్, డైరెక్టర్‌గా మత్స్యగిరిలు పాత్రలు పోషించగా, ఉపాధ్యాయులుగా మరికొందరు విద్యా ర్థులు వారి పాత్రలను చాలా చాకచక్యంగా పోషించారని చైర్మన్ మరియు ప్రధానోపాధ్యాయులు అన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలను అందించారు.కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, శ్యామ్, నర్సింహ్మ, మల్లేష్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



నేరేడుచర్లలోని ఆటోనగర్‌లో షేక్ అలీ(25) ఉరి వేసుకొని మృతిచెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ శనివారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన ఎండి.అబ్దుల్‌ఖాదిర్ వద్ద ఉంటూ విద్యను అభ్యసించిన షేక్ అలీకి సుమారు ఆరు సంవత్సరాల క్రితం తన కూతురు అజ్మత్‌ను ఇచ్చి వివాహం జరిపించాడు. వీరుఇరువురు స్థానిక ఆటోనగర్‌లో నివాసం ఉంటున్నారు. షేక్ అలీ ఈనెల 21న ఇంటినుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో పరిసర ప్రాంతాలలో వెతికినా ఆచూకీ లభించలేదు. నేడు సాయంత్రం ఆటోనగర్‌లోని షేక్ ట్రాక్టర్స్ షెడ్ నందు అలీ ఉరి వేసుకొని చనిపోయినట్లుగా పరిసర ప్రాంత ప్రజలు గుర్తించినట్లు, అలీ చెడు వ్యసనాలకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని మృతి చెందినట్లు మామ అబ్దుల్ ఖాదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో పశువుల కొట్టం దగ్ధం

**నాంపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లపు రాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లిరెడ్డి కరుణాకర్‌కు చెందిన పశువుల కొట్టం, గడ్డి వాము ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో వ్యవసాయ సామాగ్రి పూర్తి స్థాయిలో కాలిపోయి పనికి రాకుండా పోయాయి. దీంతో తీవ్ర ఆస్తి నష్టం సంభవించినట్లు మాజీ సర్పంచ్ కరుణాకర్ తెలిపారు.

# తెలంగాణలో బిఎస్పీ జెండా ఎగరడం ఖాయం



**చిట్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ప్రగతి భవన్‌పై ఎగరనున్నది బిఎస్పీ జెండాయేనని, త్వరలో తెలంగాణలో బహుజనుల రాజ్యం వస్తుందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో జరిగిన పార్టీ నకిరేకల్ నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు పట్టణ కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఎస్పీని చూస్తే బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు వణుకు మొదలైందని అందుకే ఎప్పుడూ స్మరించని బహుజనుల నినాదం, జై భీమ్ నినాదాలు చేస్తున్నాయని, బహుజనుల ఉద్ధరణ కోసం శ్రమించిన మహనీయుల విగ్రహాలను సైతం ఏర్పాటు చేసేందుకు ఆయా పార్టీల నాయకులు ముందుకు వస్తున్నారన్నారు. జిల్లాలో అధికార పార్టీకి చెందిన నల్లగొండ, నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు ఇసుక మాఫియాకు పాల్పడుతూ రూ. 3500 కోట్లు కొల్లగొట్టారని, ఈ అక్రమ మైనింగ్ మాఫియా వెనుక మంత్రుల ప్రమేయం ఉండడంతో పాటు సీఎం హస్తం కూడా ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణపై సీఎం కెసిఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన భాధ్యత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌లో ఎన్నో అక్రమాలు, అవినీతి దాగి ఉన్నాయన్నారు. పేద ప్రజల అసైన్డ్ భూములను ధరణి పోర్టల్ నుండి తీసివేసి పేద ప్రజల నోటికాడి బువ్వ తీసేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. జిల్లా రైతాంగానికి, ప్రజలకు సాగు, తాగు నీరు కల్పించే ఉద్దేశ్యంతో రూ. 700 కోట్లతో నిర్మిస్తున్న ఉదయ సముద్రం ప్రాజెక్టు 20 ఏళ్ల గడుస్తున్నప్పటికీ ఇంకా పూర్తి కాకపోవడం వెనుక దాగి ఉన్న మర్మమేమిటో సీఎం కెసిఆర్ చెప్పాలన్నారు. నల్లగొండను దత్తత తీసుకుంటానని పలుమార్లు చెప్పిన కెసిఆర్‌కు ఉదయం సముద్రం ప్రాజెక్టు ఎందుకు గుర్తు రావడం లేదో తెలియడం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తిపై చిత్తశుద్ది లేకపోవడంతోనే ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో నేషనల్ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, ఉపాధ్యక్షుడు దాగిళ్ల దయానందరావు, బాలస్వామి, వెంకటేష్ చౌహాన్, గొల్ల సతీష్, జాడి రాజు, నర్రా నిర్మల, బొడ్డు కిరణ్, ఇంద్రపల్లి కవిత, పూదరి సైదులు, గోవర్ధన్, పంబాల అనిల్‌కుమార్, నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, గోసుకొండ కవిత తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికపై ఇంటింటి సర్వే



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**

ఎట్టకేలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శనివారం ఇంటింటి సర్వేను ప్రారంభించారు. గ్రామంలోని లబ్ధిదారుల కోసం ఇప్పటికే గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గతంలో ఉన్న దాగ్ బంగ్లా స్థలంలో సర్వే నెంబర్ 25, 38లో అపార్టుమెంట్ తరహాలో 56 ఇళ్లను సుమారు రూ. 2.82 లక్షల అంచనా విలువతో నిర్మిస్తున్నారు. గత ఐదేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఈ ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరాయి. కానీ లబ్ధిదారుల ఎంపికకు ఏళ్లుగా తాత్సారం చేస్తున్నారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి గత మూడు రోజులుగా ధరఖాస్తులను స్వీకరించారు. గ్రామంలో వచ్చిన మొత్తం 235 ధరఖాస్తులపై సర్వే నిర్వహిస్తున్నారు. ఇంటింటి సర్వే భాధ్యతలను పంచాయితీ, రెవిన్యూ సిబ్బందికి అప్పగించారు. గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ సర్వే కొనసాగుతుంది. ఒకే రోజు సర్వే పూర్తి చేయాలని ఆదేశాలున్నా తక్కువ బృందాలు ఉండడంతో రెండు రోజుల సమయం పట్టవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ధరఖాస్తుదారుని చిరునామా ఆధారంగా సిబ్బంది వారి ఇళ్లకు వెళ్తున్నారు. చరవాణి నెంబర్ ధరఖాస్తుపై ఉండడంతో ఫోన్ చేసి నేరుగా ఇంటికి చేరుకుంటున్నారు. ధరఖాస్తుదారుని కులం, వృత్తి, వార్షిక ఆదాయం, స్థానికంగా అద్దె ఇంట్లో ఎప్పటి నుండి నివాసం ఉంటున్నారు, సొంత ఇల్లు, వాహనాలు, భూమి కలిగి ఉన్నారా, గతంలో ప్రభుత్వం ద్వారా ఏ పథకంలోనైనా లబ్ధి పొందారా, కుటుంబంలో ఎవరికైనా అంగ వైకల్యం ఉందా అని వివరాలు నమోదు చేసుకుంటున్నారు. నేడు సర్వే పూర్తి అవుతుందని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సర్వేలో ఆర్ఐ మహ్మద్ అబ్దుల్ రఫీ, గరిషె పారిజాత, పిల్లి విజయ్, లింగయ్య, మాధవి, నజీర్, శంకరయ్య, రాములు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చైర్మన్ పరామర్శ

**చిట్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**



మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన సామ పెద్ద పాపిరెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మెండె సైదులు, పొన్నం లక్ష్మయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, జిట్ట చంద్రకాంత్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, ఘంటా శ్రీనివాస్‌రెడ్డి, జమాన్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెల కోటయ్య తదితరులు ఉన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కనగల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**

మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన అద్దంకి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్కెపిఎస్ ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ వెంకటమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పి ంచారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుట్టి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ అయితగోని వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు సీత నాగరాజు, సత్తయ్య, అయితగోని మల్లేష్, పగిడిమర్రి రాములు, గడగొట్టి పెద్దలు, కన్నెబోయిన శంకర్, ఇటికాల రాము, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**కనగల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని ఎం.గౌరారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా ఒక్క రోజు పాత్రను చక్కగా సమర్ధవంతంగా నిర్వహించారు. తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను భోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**



వివిధ అనారోగ్య కారణాలతో పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 46 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 24,45,000 చెక్కులను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది నిరుపేదలకు గొప్పవర మన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన తెలిపారు.

## మన ఊరు - మన బడి పనుల్లో వేగం పెంచాలి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**



మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల్లో చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన విద్యుత్ సౌకర్యం, తాగు నీటి ఏర్పాటు, భవనాలకు రంగులు, వంట గదుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయించేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం మంజూరు చేయాలని కోరుతూ ఆయనకు అదే గ్రామానికి చెందిన ఆరూరి స్వామి, అంగన్‌వాడీ టీచర్ వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భక్తితో మానసిక ప్రశాంతత

**శాలిగౌరారం, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**

ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మానసిక ప్రశాంతత పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి కళ్యాణ నవరాత్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం ఇటుకలపహాడ్ గ్రామంలోని చినబోయిన భద్రయ్య తండ్రి వీరయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర రణీల, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, కట్ట వెంకట్‌రెడ్డి, కందుల అనిత వేణుగోపాల్‌రెడ్డి, చాడ హాతీష్‌రెడ్డి, వలిశెట్టి దశరథ, సర్పంచ్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్‌ఫామ్‌పై రైతులు దృష్టిసారించాలి

మునగాల, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని నేలమ ర్రి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ గురించి, పంట రుణాల గురించి రైతులకు శిక్షణ కల్పించారు. మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట రైతులకు లాభదాయకంగా ఉంటుందని, రైతులందరు దృష్టిసారించి ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు. ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చున్నారు. ఈ బిందు సేద్య పరికరాలకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, ఇతరులకు 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. 8-12 టన్నుల దిగుబడి 25-30 సంవత్సరాలు వరకు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భవాని, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, గ్రామ సర్పంచ్ జలగం సోములు, రైతులు పాశం ఇంద్రారెడ్డి, రణబోతు పాపిరెడ్డి, గురుపుడి శంకర్, చిట్యాల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో బలపడుతున్న బిజెపి

నడిగూడెం, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

ప్రజా గోస - బిజెపి భరోసాలో భాగంగా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలతో క్షేత్ర స్థాయిలో బిజెపి బలపడుతుందని జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. గత 10 రోజులుగా నిర్వహిస్తున్న సమావేశాలకు మంచి స్పందన ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియవరుస్తుండడంతో బిజెపికి ఆదరణ పెరుగుతుందన్నారు. ఎక్కువ శాతం యువత బిజెపి వైపు చూస్తుందన్నారు. బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్నర్‌ల సమావేశాలతో క్షేత్ర స్థాయిలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను సమగ్రంగా చర్చించి నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారన్నారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు వరం

నడిగూడెం, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరమని వారికి అవి ఎంతో ఆసరానిస్తున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని కరివిరాల, చెన్నకేశవాపురం, వేణుగోపాలపురం, బృందావనపురం, నడిగూడెం గ్రామాల్లో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తుందన్నారు. ముఖ్య మంత్రి సహాయనిధి పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కళ్యాణలక్ష్మి పథకం అమలులోకి వచ్చిన తరువాత బాల్య వివాహాలు తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బానాల కవిత నాగరాజు, తహసీల్దార్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గండమల్ల స్వరూపా వెంకన్న, కలకొండ పుల్లమ్మ, దేవ బత్తిని వెంకటనర్సయ్య, సి ఓగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, ఎంపిటిసిలు గోలి సునీత, రమాదేవి, నాయకులు నర్సిరెడ్డి, బడేటి చంద్రయ్య, పాలడుగు ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, బొల్లం శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, నలమాద నారాయణరావు, సురేందర్‌రెడ్డి, పుల్లయ్యగౌడ్, భోనగిరి ఉపేందర్, ఖలీల్ అహ్మద్, జలీల్, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తుందని, నిరుద్యోగ యువతకు ఇంటి ముంగిటకు పలు రకాల కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పించిన బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అభినందనీయులని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పెరిక భవన్‌లో శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేడు తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా పలు కంపెనీలు పెట్టడానికి పోటీలు పడుతున్నాయన్నారు. ఐటి శాఖ మంత్రి కెటిఆర్ హైద్రాబాద్ నగరాన్ని ఐటి హబ్‌గా తీర్చిదిద్దారన్నారు. పన దీంతో నేడు ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ వంటి ఉన్నత విద్యలు పూర్తి చేసిన ఎంతో మంది యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు. కోదాడ ప్రాంతం మొదటి నుండి విద్య, వాణిజ్య రంగాల్లో పేరుగాంచిందన్నారు. గత రెండు దశాబ్దాల కాలం నుండి కోదాడలో ఇంజనీరింగ్ కళాశాలలు నగరాలకు ధీటుగా స్థాపించబడ్డాయన్నారు. నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కల్పతరువు వంటిదన్నారు. కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంది సత్యం మాట్లాడుతూ వేలాది మంది నిరుద్యోగ యువతకు కోదాడ జాబ్‌మేళా వేదిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉండి కూడా సమాచార లోపంతో ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, ఇటువంటి తరుణంలో స్థానికంగా జాబ్‌మేళాను నిర్వహించి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించిన శశిధర్‌రెడ్డి ఆలోచన ప్రశంసనీయమన్నారు. మెగా జాబ్‌మేళా నిర్వాహకురాలు ఆశా జ్యోతి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు పిల్లల భవిష్యత్ మీదనే ఆధారపడి ఉంటాయన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రాంతంలో వేలాది మంది ఉన్నత విద్యార్హతలు పూర్తి చేసిన విషయం గమనించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, మోతె ఎంపిపి ఆశా శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి యెర్నేని వెంకటరత్నంబాబు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, అనంతగిరి జడ్పీటీసీ కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, దొడ్డా నారాయణరావు, పిల్లుట్ల శ్రీనివాస్, ఒరుగంటి ప్రభాకర్, బుర్రి శ్రీరాములు, బొలిశెట్టి కృష్ణయ్య, తిపిరిశెట్టి సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, బేతవోలు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, గుండపునేని పద్మ మధుసూదన్, గరిణె కోటేశ్వరరావు, ఆయా కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# మాణిక్‌రావ్ ఠాక్రే పర్యటనను విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



తెలంగాణ ఎఐసిసి ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే మార్చి 1న కోదాడకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికి పర్యటనను విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పట్ల ప్రజలు పూర్తి నిరాశలో ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇరు పార్టీలు ప్రజలను మోసం చేశాయన్నారు. అధికార పార్టీ నాయకులు అవినీతి, అరాచకాలకు పాల్పడిన సొమ్ముతో ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నాయని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలన్నారు. మార్చి 1న హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కోటిరెడ్డి, షాబుద్దీన్, గంధం యాదగిరి, కర్రి సుబ్బారావు, చింతల పాటి శ్రీను, కాంపాటి శ్రీను, బాగ్దాద్, బాజాన్, పిడతల శ్రీను, ఎస్‌దాని, ఖాజాగౌడ్, బాబా, రజనీకాంత్, మోహన్‌రావు, ముస్తఫా, లక్ష్మీనారాయణ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చడం అభినందనీయమని వాగ్దేవి విద్యా సంస్థల చైర్‌పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఎంజియు ప్రకటించిన డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా ఎస్‌జిపిఎ గ్రేడ్లు సాధించి యూనివర్సిటీ స్థాయిలో విజయదుందుభి మోగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు పూలబొకేలు అందజేసి అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. తమ విద్యా సంస్థల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యంతో కూడిన విద్యను అందజేస్తున్నామని తెలిపారు. కళాశాల మొత్తంగా 53 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివశంకర్, అధ్యాపకులు ఎస్‌కె సాజిద్, వెంకట్, సైదులు, లక్ష్మయ్య, స్వరూప, శ్రీను, ఇస్మాయిల్, రంగారావు, కాశయ్య, గోవర్ధన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకందేలా చూడాలి

అనంతగిరి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన అన్నారు. మండలంలోని శాంతినగర్ గ్రామంలో శనివారం ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచి జరగబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు యడ్లపల్లి రామారావు, మండల నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణే దేశానికి దిక్సూచి

**-శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి**

*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



అన్ని వర్గాల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎఆర్‌సిగార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో 485మందికి రూ.4.85లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీఓ బి.చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న పథకాలతో ప్రజల్లో చెరగని ముద్రవేశారన్నారు. పథకం అమలు నాటి నుండి 12లక్షల 4850 మందికి రూ.10,485కోట్ల చెక్కులను అందజేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు రాబోయే ఎన్నికల్లో వారే ప్రచారసారథులుగా పనిచేసి మళ్లి కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. అభివృద్ది, సంక్షేమ పథకాల లబ్దిని తెలియజేలా పుస్తకాలు ముద్రించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను డ్రా పద్దతిలో అర్హులైన పేదలకు త్వరలో అందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు రూ.3లక్షలు అందించనున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు రైతుబంధు, రైతుభీమాతో పాటు 24గంటలు ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ అభివృద్ది చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మిర్యాలగూడ ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, పోకల శ్రీవిద్యరాజు, పుట్టల సునితకృపయ్య, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), సీనియర్ నాయకులు నాగార్జునాచారి, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, వైస్ఎంపిపి అమరావతి సైదులు, పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య,కరుణాకర్‌రెడ్డి,పాక్స్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, జేరిపోతుల రాములుగౌడ్, పాదూరి సంజీవరెడ్డి, తహాశీల్ధార్ అనిల్‌కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల సంక్షేమం విస్మరిస్తే..ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

**-యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు బిసి బంధు పథకం అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ మిర్యాలగూడ పట్టణంలో మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అణచివేతకు గురి చేస్తున్నాయన్నారు. దళితబంధుతో పాటు పేదరికంలో ఉన్న బిసిలకు ప్రభుత్వం బిసి బంధు అమలు చేయాలన్నారు. బిసిలను పాలకులు కేవలం ఓటు బ్యాంక్‌గా చూస్తున్నారని, బిసిల సంక్షేమం విస్మరిస్తే ఎన్నికల్లో తగిన బుద్ది చెప్తారన్నారు. ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న బిసి నాయకులు ఐక్యం కావాలని, బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని సంఘటితంగా ఎదుర్కొవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం ప్రతినిధులు పొలిశెట్టి అజయ్, ఇంద్రాచారి, రాంబాబు, నర్సింహ, రవి, గంగాధర్, రుషి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి: ఎంపిడిఓ

*త్రిపురారం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించేందుకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం మండలంలోని డొంకతండా, బడాయిగడ్డ, చెన్నాయిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. అనంతరం అమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల కూలీల రిపోర్టింగ్‌ను పెంచేందుకు నూతన సాంకేతికత ఎన్ఐసి నమూనాల్లో మస్టర్ రూపొందించడం అందుకు అనుగుణంగానే రోజుకు రెండుసార్లు అన్‌లైన్ మస్టర్‌లో కూలీల హాజరును నమోదు చేయడంతో పాటు ఫోటోను అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారులకు పంపించాలన్నారు. నిర్ణీత సమయంలో కూలీలు పని ప్రదేశంలోకి వెళ్లి నిర్ధారిత కొలతల ప్రకారం పనులు చేసి గరిష్ట వేతనం పొందాలన్నారు.

# భరత్ సేవలు అభినందనీయం: చంద్రారెడ్డి

*త్రిపురారం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



మండలంలోని కంపసాగర్ కృషివిజ్ఞాన కేంద్రంలో పంట ఉత్పాధక శాస్త్రవేత్తగా రైతులకు ఎనలేని సేవలందించిన డాక్టర్ టి.భరత్ సేవలు అభినందనీయమని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. స్థానిక కృషివిజ్ఞానకేంద్రంలో శాస్త్రవేత్తగా పనిచేసిన భరత్ బదిలీపై మదిరకు వెళ్లగా అయను శనివారం స్థానిక కృషివిజ్ఞానకేంద్రంలో కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ యువశాస్త్రవేత్త భరత్ కృషివిజ్ఞానకేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండి పంటల సాగు, భూసార పరీక్షలు, సేంద్రియ సాగు తదితర వాటిపై అవగాహన కల్పించడం, అందుకు అవసరమైన పలు రకాల శిక్షణలతో పాటు క్షేత్రస్థాయిలో రైతులకు సేవలందించడం హర్షనీయమన్నారు. అనంతరం భరత్‌ను పూలమాలలు, శాలువాలతో యువ రైతు మర్ల అనిల్‌రెడ్డి,పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ లింగయ్య,శాస్త్రవేత్తలు రాములమ్మ, హిమబిందు, పల్లవి, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు దూళిపాల రామచంద్రయ్య, నారాయణదాస్ బిక్షమయ్య, పెద్దబోయిన మల్లయ్య తదితరులు ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

*మోతె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అద్యక్షులు జంపాల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థినీకి రోజుకు 35 రూపాయలు అందించడం అన్యాయమని, విద్యార్థులు అర్ధాకలితో అల్మట్టిస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందించాలని ప్రిన్సిపల్‌ని కోరారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు సాలయ్య, కార్యవర్గ సభ్యులు వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన ఈదుల వాగు

*ఆలేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గుంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బాల్లో 1049 సర్వే నెంబర్లు వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ వెనకాల ఈదుల వాగు కబ్జా చేసి గోడలు నిర్మిస్తున్నారని వస్పరి రవికుమార్ ప్రజా దర్బార్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదుల వాగును కబ్జా చేసి నిర్మాణం చేయడం వలన వాగు ఉధృతంగా ప్రవహించి ఇండ్లలోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, రైతు పొలాల్లో నీరు పోయి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. కబ్జాదారులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

# క్రిమిసంహారక మందుల వినియోగాన్ని తగ్గించాలి: సైదులు



*మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

యాసంగి పంటలపై సోకే తెగుళ్లకు క్రిమిసంహారక మందుల వినియోగాన్ని తగ్గించాలని ఎఇఓ అజ్మీరా సైదులు అన్నారు. పంట పొలాల పరిశీలనలో భాగంగా శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి, నందిపాడ్ గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పైర్లకు అధికంగా అగ్గితెగుళ్లు, పాముపొడ, కాండం తొలిచే పురుగు తదితర తెగుళ్లు సోకుతున్నాయని, వాటిని నియంత్రణకు వ్యవసాయాధికారులు సూచించిన మందులను పిచికారి చేయాలన్నారు. పంట రోగనిరోధకశక్తి మెరుగుదలతో పాటు పైరుగింజ నాణ్యంగా ఉండేందుకు పైవేతగా 25కిలోల పోటాష్, మల్టీకె పోటాష్ పోషణాన్ని ద్రవరూపంలో పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జానపాటి శ్రీను, ధనావత్ సూర్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరు సొసైటీ చైర్మన్‌ను కలిసిన రైతు సహకార సంఘం పాలకవర్గం

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు రైతు సహకార సంఘం పాలకవర్గం పీఏసీఎస్ చైర్మన్ కంచెర్ల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ముల్కనూరి సొసైటీ చైర్మన్ ఈ.ప్రవీణ్‌రెడ్డిని శనివారం కలిశారు. ముల్కనూరి సొసైటీలో జరుగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని విత్తనశుద్ధి కర్మాగారం, ఎరువుల గోడౌన్‌లను, పత్తిమిల్లు గోడౌన్‌లను, రైస్ మిల్లు గోడౌన్‌లను పరిశీలించారు. అనంతరం రైతులకు విద్య, వైద్య, ఆరోగ్యంగా ఇచ్చే లోన్‌ల గురించి ముల్కనూరి సొసైటీ చైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో సహకార సంఘాలు అభివృద్ధి చేసుకోవాలని మోత్కూరు పీఏసీఎస్ చైర్మన్ కంచెర్ల అశోక్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సంఘ డైరెక్టర్‌లు దిట్ట లక్ష్మయ్య, బయ్యని చంద్రశేఖర్, పురుగుల మల్లయ్య, పద్మరెడ్డి, కారుపోతుల ముత్యాలు, డీ.రాములు,



తాళ్ళపల్లి స్వామి, పద్మ, పుష్కాక సుజాత, సీఈవో లక్ష్మీ, సిబ్బంది షేక్ యాకూబ్, సుంకరబోయిన సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిస్ క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ప్లేట్‌లు బహూకరణ

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మండలం దత్తప్పగూడెం, ప్రాథమిక పాఠశాలలో ఎంప్లాయిస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన ప్లేట్‌లను శనివారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తొంట కృష్ణ, భిక్షం మాట్లాడుతూ .. గ్రామంలోని ఎంప్లాయిస్ అందరిని కలుసుకుని ఎంప్లాయిస్ క్లబ్ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు ముందుండి నిర్వహించడంలో భాగస్వామ్యం పంచుకుంటుందని, అందులో భాగంగా విద్యార్థులకు ఎంప్లాయిస్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం భోజనం ప్లేట్‌లను బహూకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.మధుసూదన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు డీ.నరేష్,



గ్రామ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, పాఠశాల చైర్మన్ బి.అయిలయ్య, గ్రామపెద్దలు కంచర్ల గురునాధరెడ్డి, వీ.భిక్షం, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాంసాహార విక్రయదారులను హెచ్చరించిన మున్సిపల్ కమీషనర్

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మేక మాంసం, కోడి మాంసాలను విక్రయదారులను రోడ్లపై వ్యర్థపదార్థాలు వేయకూడదని మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ శనివారం హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ మాట్లాడుతూ .. మాంసం దుకాణాల నుండి వచ్చే వ్యర్థపదార్థాలను రోడ్లపై, చెరువులో, బిక్కేరులో ఇష్టానుసారంగా వేయకూడదని, ఇట్టి వ్యాపారులను పట్టణ ప్రాంతాలలో దూరంగా గుంతలు తీసి పాతి పెట్టాలని కోరారు. రోడ్లపై వేయడం వలన కుక్కలు తిని మనుషులపై దాడి చేస్తున్నాయని, వ్యర్థపదార్థాలు రోడ్లపై వేయకూడదని, వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బుర్ర సంతోష్,



నర్సింహాచారి, మన్నె భీముడు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బున్యాదిగాని కాలువకు గోదావరి నీటిని అందించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

సంగ్యాతండ వద్ద తూము ఏర్పాటు చేసి మండలంలోని రాంపురంతండ, పల్లెపహాడ్, పెద్ద తండ, రుస్తాపురం గ్రామాలలోని చెరువులను, కుంటలను గోదావరి నీటి ద్వారా నింపి వడపర్తి కత్వా నుంచి బునాదిగాని కాలువ ద్వారా వ్యవసాయానికి సాగునీటిని అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం తుర్కపల్లి మండలంలోని రుస్తాపురం, పెద్దతండ, సంగ్యాతండ గ్రామాలలో ఇంటి ఇంటికి సిపిఎం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్లూరి మల్లేశం గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. బస్వాపురం రిజార్వాయర్‌లోకి వెల్తున్న కాలువకు సంగ్యాతండ వద్ద తూము ఏర్పాటు చేసి వడపరితన కత్వామ్ మీని రిజార్వాయర్ చేసి గోదావరి నీటితో భువనగిరి పెద్ద చెరువు మీదుగా అనాజీపురం చెరువు ద్వారా పహిల్మాన్‌పురం చెరువును రిజార్వాయర చేసి బునాదిగాని కాలువ ద్వారా గోదావరి నీటిని అందించి జిల్లా ప్రజలకు



మూసినీటి నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఇంటి ఇంటికి కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల నాయకులు గడ్డమీది నర్సిహ, కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన జర్నలిస్టులు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి హైద్రాబాద్‌లోని కొంపల్లిలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి తుర్కపల్లి జర్నలిస్టులు పెండెం రవి, గడిపే ఇంద్రయ్య, కొలనుపాక కొండల్, జివిలిక పల్లిమహేష్, పులిగిల్ల స్వామి హాజరయ్యారు. అనంతరం ఆయన జర్నలిస్టులను సన్మానించారు.

# గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విఫ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పలపహాడన సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి హైదరాబాద్ కొంపల్లిలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను విస్తృతపర్చాలి: కౌన్సిలర్ జానిపాషా

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మహిళా శిశుసంక్షేమాభివృద్ధి శాఖ అధ్వర్యంలో అందిస్తున్న అంగన్‌వాడీ సేవలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని 43వ వార్డు కౌన్సిలర్ జానిపాషా అన్నారు. శనివారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులతో అంగన్‌వాడి సేవలపై అరాతీశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలతో పాటు కిశోరబాలికలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు, చిరుధాన్యాల వినియోగంపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిరా వ్రహకులు లబ్దిదారులకు అందుబాటులో ఉండి మాతాశిశుమరణాలు తగ్గించడంతో పాటు బాల్యవివాహాలను అరికట్టడంతో పాటు చిన్నారులకు అట-పాటలతో విద్యాబుద్దులు నేర్పిలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో పనిచేసే అశావర్కర్లు 24గంటలు ఉంటారని, అరోగ్య సమస్యలుంటే వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మేహారాజ్, షాహిన్, షబానా, సజ్మ, అశావర్కర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణలు

**మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఈనెల 23న దళితబంధు పథకం లబ్దిదారుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ సందర్భంగా చాకలి మంగళి పనులన్నీ నేనే చేయాలా అన్న వ్యాఖ్యల పట్ల శనివారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అయా కులాలకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయా సంఘాల బాధ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే తాను వ్యక్తి గతంగా ఎవరిని కించపరిచే వ్యక్తిని కానని పేర్కొన్నారు. బిసి వర్గాల సహకారం వల్లనే తాను రెండుసార్లు గెలిచి ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. తాను చిన్న నాటి నుండి అయా వర్గాలతో కలిసి మెలసి ఉండడంతో పాటు అభివృద్ధికి తనవంతు సహకారం అందించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ తన వ్యాఖ్యల పట్ల ఎవరైనా బాధ కలిగితే క్షమించాలని కోరారు.

# కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**త్రిపురారం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలలో మౌళిక



వసతుల కల్పన, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఇఓ బాలాజీనాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతలో భాగంగా అయా పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేందుకు ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్, చెన్నాయిపాలెం, దుగ్గేపల్లి, పెద్దదేవులపల్లి, నీలాయిగూడెం హైస్కూల్‌లో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 400మంది విద్యార్థినీ విద్యార్థులకు స్టడీమెటిరియల్‌తో పాటు నమూనా ప్రశ్నపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్యయాదవ్, మెండె వెంకట్‌యాదవ్, మహేష్, నవీన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, గౌతమ్, సత్యనారాయణ, సైదిరెడ్డి , గోపినాయక్, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నర్సింహ, దశరథనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందే

**-జిల్లా ఇంచార్జి నందకుమార్ యాదవ్**

*గుండాల ప్రభాతవార్త:*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చాల్సిందేనని బీజేపీ జిల్లా ఇంచార్జి నందకుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని రామారం గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ ఎర్రగోళ్ల నర్సింహ అధ్యక్షతన జరిగిన ప్రజాగోస బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి యాదాద్రి జిల్లా ఇంచార్జ్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా తన ఇంట్లో మాత్రం అందరికి పదవులు ఇచ్చుకుని నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆయన ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం బీజేపీ కి ఓటు వేసేలా ప్రజలను చైతన్యం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతుల ఖాతాల్లో డబ్బులు వేసిన సందరభంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి




పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరాఠి బీరప్ప, మాజీ మండల అధ్యక్షులు జక్కిరెడ్డి మధుమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బబ్బూరి సుధాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు వల్లాల మల్లేశం, మహిళ మోర్చా మండల అధ్యక్షులు మల్లెపాక పద్మ, బిక్షం, నగేష్, గణేష్, కృషణ, సంతు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికిలో తెలంగాణ నెంబర్ వన్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

గ్రామాల అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో ఉందని తుర్కపల్లి ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్‌లు అన్నారు. యాదాద్రి భువనగిరి జిలాలన తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూరన గ్రామంలో గ్రామసర్పంచ్ దూబల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ సంతోష భాస్కర్‌రెడ్డి నిధుల నుండి రూ.5లక్షల జిల్లా పరిషత్ నుండి రూ.2.50లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భూక్యా సుశీల, బీకు నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రతి గ్రామాల్లో సీసీ రోడ్లు అండర్ గ్రౌడ్ డ్రైనేజీ, అనేక పనులతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, వార్డు మెంబర్ కీసరి శేఖర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడిపల్లి రాజు, గోపనబోయిన



మల్లేష్, చిన్న నాయక్, బాల్‌రెడ్డి, బోల్ల భాస్కర్, మల్లారెడ్డి, మేడిపల్లి కృష్ణ, మోత్కుపల్లి రవి, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఆయుష్మాన్ భారత్

*కట్టంగూర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

పేద ప్రజల ఆరోగ్యకోసమే కేంద్రంలోని నరే ంద్రమోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చిందని, ఇది పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని బిజెపి జిల్లా దళితమోర్చ అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పామన్‌గుండ్లలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కారంపూడి సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందకుండా ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జీరో బ్యాంక్ అకౌంట్లు తెరిపించి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా చేసిందన్నారు. ఆయుష్మాన్‌భారత్ ద్వారా పేదలకు ఎలాంటి ఆరోగ్యసమస్య వచ్చిన రూ.ఐదులక్షల వరకు ఉచితంగా కేంద్రమే చూసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెన్సార్‌బోర్డు సభ్యురాలు, బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర




నాయకురాలు బండారు శైలజ, మండలపార్టీ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, మండలపార్టీ మాజీ అధ్యక్షులు ముడుసు భిక్షపతి, పులకరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 14-బి పాలరం మేజర్ కాలువకు నీటిని విడుదల చేయాలి

*అనంతగిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

14-బి పాలవరం మేజర్ కాలువ పరిధిలోని గ్రామాలకు ఎన్నెస్పీ అధికారులు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి చేతికి వచ్చిన పంట పొలాలను కాపాడాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఎన్నెస్పీ డీఈకు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, రైతులు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో మేజర్ కాలువ కింద వరి సాగు చేశామని ఎన్నెస్పీ అధికారులు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయకపోవడంతో ఆయకట్టు పరిధిలోని పొలాలన్ని ఎండిపోతున్నాయన్నారు. వారబంధి విధానంతో పొలాలకు సరిగా నీరందడం లేదని, వ్యవసాయానికి త్రీ ఫేస్ విద్యుత్ సక్రమంగా ఇవ్వకపోవడంతో లోవోల్టేజి కారణంగా ఇప్పటికే సుమారు 200 మోటార్లు కాలిపోయాయన్నారు. వారబంధి విధానాన్ని రద్దు చేసి ఎక్కువ కెపాసిటీతో నీటిని సిబ్బంది పర్యవేక్షణలో విడుదల చేసి మేజర్ కాలువ పరిధిలోని రైతులను ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటరెడ్డి, ఇస్మాయిల్, కనకయ్య, వెంకన్న, నాగుల్, గుర్రం వెంకటరెడ్డి, వేణు, లక్ష్మారెడ్డి, పాండు, సైదులు, ఉపేందర్, లింగయ్య, సంపత్, ఉపేందర్‌రావు, వీరయ్య, నాగులు, సైదులు, జోగయ్య, వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

*తిప్పర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



ఉపాధ్యాయుల సమాజ నిర్మాతలని నల్లగొండ జడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గౌతమి మోడల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఆటపాటలు తిలకించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ఆకాంక్ష గుర్తించి వాటి సాకర్యానికి చిత్తశుద్ధి కృషి చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్, ఎంపిటిసి పల్లె ఎల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినిలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:*



హాలియా మున్సిపాలిటీలోని వీఎస్ఆర్ ప్రైమరీ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐఏఎస్ అధికారిగా పి.వసంతి, డీఈవోగా అమూల్య, ఎమ్ఆర్‌వోగా ఈ.దీక్షత, ఎంఈవోగా భవిత, ప్రధానోపాధ్యాయులుగా అమాన్‌లు తమ యొక్క బాధ్యతలను నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని, ఉపాధ్యాయులుగా ఒక్క రోజు ఉన్న విద్యార్థులు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారో అంత కంటే ఎక్కువ పరిస్థితులను ఉపాధ్యాయులు ప్రతి రోజు ఎదుర్కొంటరన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, దుర్గ, అంజి, సునీత, రహీమా, నాగమణి, నిఐత, పావని, సబీహా, పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంగవానికుంట పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:*



అనుముల మండలం పంగవానికుంట ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్ఈవోగా పిడిగం ఇందు, ప్రధానోపాధ్యాయులుగా సింధూ, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, సయ్యద్ అహ్మద్, అంగన్‌వాడీ వర్కర్ మంగమ్మ, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం,శ్రీమంత కార్యక్రమాలు

*అడవిదేవులపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



మండలంలోని ముదిమాణిక్యం, ఉల్సాయిపాలెం,గాంధీనగర్,బంగారిగడ్డ అంగన్వాడీ కేంద్రాలలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం,శ్రీమంత వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి పాల్గొని మాట్లాడుతూ గర్భందాల్చిన ప్రతి మహిళ అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోకుని ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా 3సుండి 6సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, ఆటపాటలతో పాటు ఆంగ్ల భాషను అంగన్వాడీ టీచర్లు నేర్పుతారని తెలిపారు.అందరూ తమ పిల్లను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి పిల్లల మానసిక , శారీరక అభివృద్ధికి తోడ్పడే విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండలు, గ్రామ పెద్దలు , అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, పిల్లలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి గురై రెండు మేకలు మృతి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం ఎల్లంబావికి చెందిన బాలెం లక్ష్మయ్యకు చెందిన రెండు మేకలు విద్యుదాఘాతానికి గురై శనివారం మృతి చెందాయి. పెంపకం దారుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో జీవాలు మేతకు వెళ్లిన ప్రాంతంలో కొయ్యలగూడెం స్టేజి సమీపంలో మిషన్ భగీరథ సంపు వెనుకాల పరిశ్రమలకు వెళ్లే విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తెగి పడిపోయాయి. అటుగా వెళ్లిన రెండు మేకలు వైర్లకు తగిడి అక్కడిక్కడే మృతది చెందాయి. కాగా మేకల కాపరికి పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం

## సిఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి



**నకిరేకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన నకిరేకల్ అభివృద్ధి ప్రదాత, స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య 26 మందికి లబ్దిదారులకు రూ.9లక్షల 50వేలు విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ మరియు కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన దిండుగాల యాదగిరి రూ. 2లక్షల 50వేలు ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి సియంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి ల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలందరు సిఎం సహాయ నిధి పేద ప్రజలందరు సిఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చొరవ తీసుకొని సిఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంకిరెడ్డిగూడెంలో 'దివీస్' ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామంలోని జెడ్పీ, ఎంపిపి, ఎంజెపిటి బిసి వెల్ఫేర్ పాఠశాలలు, టిఎస్‌డబ్ల్యూ ఆర్ఇఐఎస్‌జెసి బాలికల పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ శశిధర్ ఆద్వర్యంలో వైద్య బృందం 1364 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులు అందజేశారు. అనతంరం వారికి ఉచితంగా సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, హార్లిక్స్ ప్యాకెట్లను ప్రధానోపాధ్యాయులు చీమ్లా నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ



కార్యక్రమాల్లో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, జి.వెంకటేశ్వర్లు, యు.వంశీకృష్ణ తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం డి.నాగారం గ్రామానికి చెందిన డాకోజు నాగలక్ష్మి, చిలువేరు ధనలక్ష్మి, వరకాంతం అనసూయ, దేవరపల్లి శిరీషల కుటుంబాలను శనివారం బిజెపి నాయకులు అర్థం వెంకట్‌రెడ్డి పరమార్శించారు. తనవంతు సహాయంగా డాకోజు నాగలక్ష్మికి రూ.20 వేలు, అనసూయ, ధనలక్ష్మి, శిరీషల కుటుంబాలకు తలో రూ.10 వేల చొప్పున తనవంతు సహాయంగా ఆయా కుటుంబ సభ్యులకు బిజెపి సీనియర్ నాయకులు వరకాంతం జంగారెడ్డితో కలిసి అందజేవారు. భవిష్యత్తులో సైతం తనవంతు ఆ కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సురుగు శ్రీనివాస్, అత్తాపురం వెంకట్‌రెడ్డి, రేవెళ్లి సత్యనారాయణ, పులిగిల్ల శ్రీనివాస్‌చారి, రమేష్, లింగస్వామి

## రాజాపేటలో జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట గ్రామం అంబేద్కర్ నగర్‌లో శనివారం ఎర్రగోకుల చిన్న లక్ష్మయ్యా మృతి చెందగా ఆ కుటుంబానికి జై శ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, చెలమనపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య, సంగం వేణు, కొన్నే విజయ్, ఎక్కలదేవి శ్రీహరి, సంగం మధు, చింతల కృష్ణ, సకినాల చిరంజీవి, ఎర్రగోకుల జెస్వంత్, సత్తయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి : రాచమల్ల లక్ష్మీ పద్మావతి

**బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శనివారం దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ సుమతి, ఇఓ జి.నరేందర్‌రెడ్డి నూతన ధర్మకర్తలచే ప్రమాణ స్వీకరాం చేయించారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్‌లు ఎన్నిక కాగా ధర్మకర్తలుగా కసిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, యాకరి యాదగిరి, సోము రమేష్ కురుమ, డబ్బీకార్ రాజేశ్వర్, మెరుగు శివకుమార్ ఆలయ ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ చింతల గణపతి, పల్లెగూడెం సర్పంచు సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, మాజీ సర్పంచు పల్లె యాదిరెడ్డి, ఉప సర్పంచు కొండూరు వెంకటేశంగౌడ్, చెరుకు అచ్చయ్యగౌడ్, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, బూరుగుపల్లి నర్సింహా సాగర్, కూనోజు ఉప్పలాచారి, వార్డు సభ్యులు టంగుటూరి భరత్, ఎర్రోళ్ల స్వరూప, కట్ట బాలమణి, చెరుకు బాలరాజుగౌడ్, కో-ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, చెరుకు కుమార్ తదితరులున్నారు.

# ఆలయ గాలి గోపురంకు బూరి వారాళం

**బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయ రాజగోపురం, విమాన గోపురం పున నిర్మాణం కోసం వెంకిర్యాల గ్రామ వాసులు హైద్రాబాద్‌లో ఉంటున్న టంగుటూరి నీరజ నాగరాజు దంపతులు పెళ్లి రోజు సందర్భంగా శనివారం కుటుంబ సమేతంగా భగవంతున్ని దర్శించుకుని విరాళంగా రూ.2 లక్షలను ఆలయ కమిటీ చైర్మన్‌కు అందజేశారు. అన్నప్రసాద వితరణ నిర వ్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, హైకోర్టు అడ్వకేట్ జగత్పాల్‌రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశం, సింగిల్‌విండో డైరెక్టర్ చింతల గణపతి, పల్లెగూడెం సర్పంచు సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, మాజీ సర్పంచు పల్లె యాదిరెడ్డి, ఉప సర్పంచు కొండూరు వెంకటేశంగౌడ్, చెరుకు అచ్చయ్యగౌడ్, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, బూరుగుపల్లి నర్సింహా సాగర్, కూనోజు ఉప్పలాచారి, వార్డు సభ్యులు టంగుటూరి భరత్, ఎర్రోళ్ల స్వరూప, కట్ట బాలమణి, చెరుకు బాలరాజుగౌడ్, కో-ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, చెరుకు కుమార్ తదితరులున్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల శ్రద్ధ పెట్టాలని, వారికి కనీస సమయం కేటాయించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలో




శనివారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో చక్కగా బోధిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అలాగే విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగేందుకు విద్యాబోధన ఏ విధంగా చేయాలనే విషయంలో అనేక మార్గాల ద్వారా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీలను ఆమె అభినందించారు. సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో దిశ దశ నిర్దేశకంలో రూపుదిద్దుకున్న మన ఊరు మన బడి మొదటి విడత కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో 9 వేల ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే మార్చి 31లోగా 12 అంశాలకు సంబంధించి అనేక వసతులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ఆధునికంగా, సౌకర్యవంతంగా ప్రభుత్వ పాఠశాలలు రూపొందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల మీద పెట్టే శ్రద్ధతో వారిలో మహా వ్యక్తులు తయారవుతారని, మనం విద్యార్థులకు అందించే అందుబాటు, తోడ్పాటును బట్టి వారి పెరుగుదల, వికాసం ఉంటుందని, తమ పిల్లలకు చదువుల పట్ల ప్రద్యేక శ్రద్ధ కనబర్చాలని, వారికి కనీస సమయం కేటాయించాలని, పిల్లలు విలువలతో కూడిన జీవితాన్ని సాధించాలంటే వారి బంగారు భవిష్యత్తుకు మనం ఊతగా నిలబడాలని, వారికి ఎలాంటి పరిస్థితులు కల్పించాలనేది ఆలోచించాలని, వారి మేధాశక్తిని పెంపొందించేలా శ్రద్ధ పెట్టలన్నారు. తల్లిదండ్రులు నెలకు ఒకసారి పాఠశాలలకు వచ్చి తమ పిల్లలు ఇంకా ఎలా బాగా చదివించాలి అనేది ఉపాధ్యాయులతో కలిసి సమీక్షించుకోవాలని, మన పిల్లలు కూడా ఇంటర్నేషనల్ స్థాయికి వెళ్లాలనే ఆలోచనతో ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం పూట పాఠశాలలకు పంచేటప్పుడు ఏదైనా తినిపించి పంపడంతో బాగా ఉత్సాహంగా ఉంటారన్నారు. రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ హరిత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్పతి విద్య కోసం చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం గత జూన్ నుంచి ప్రారంభించడం జరిగిందని, చదవడం, రాయడం పట్ల త్రప్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలిమెట్టులో విద్యార్థులకు తగిన విధంగా విద్యాబోధన చేసేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో విద్యార్థులను చూస్తే తొలిమెట్టు కార్యక్రమం సక్సెస్ అయిందని భావిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే పిల్లల మంచి భవిష్యత్తు ఉంటుందని, ఆస్తి లాగా చదువు తరగదని, పెరుగుతుందన్నారు. పిల్లలకు చదువు, తెలివి జ్ఞానం నేర్పించాలని, పిల్లల కోసం ఆస్తి సంపాదించకున్నా చదివించాలని, అదే వారికి పెద్ద ఆస్తి అన్నారు. ఉపాధ్యాయులతో తల్లిదండ్రుల సమావేశంలో మీ పిల్లల చదువు పట్ల అడిగి తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మూడవ శనివారం ప్రజా ప్రతినిధుల సహకారంతో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, మక్త అనంతారం గ్రామంలో తల్లిదండ్రులు పూర్తి సంఖ్యలో రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సిఎం కేసిఆర్ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుక గాను మన ఊరు మన బడి కార ్యక్రమం కింద అన్ని వసతులు సమకూర్చుతున్నారని, తద్వారా పాఠశాలల్లో నాణ్యత ప్రమాణాలు పెరిగాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న వీడియోలను వాట్సాప్‌లో పెడుతున్నారని, తమ పిల్లల చట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, భాగస్వామ్యం అవుతున్నారన్నారు. టిఎస్ఎం తొలి మెట్టు కార్యరకమంలో ఉపాధ్యాయులు బోధించే పద్ధతులను తల్లిదండ్రులు గమనించాలన్నారు. జిల్లాలో చేపట్టిన బుధవారం బోధన కార్యక్రమాల్లో విద్యార్థులు ఒక గంట గట్టిగా చదువుతున్నారని, తద్వారా వారిలో సరిగ్గా చదడం, ఉచ్చారణ, అభ్యాసనా శక్తి పెరుగుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ప్రమేయం వల్ల చదువులో గణనీయమైన పెరుగుదల, అభివృద్ధి కని ఫ్తుందని, దేవుని తర్వాత తల్లిదండ్రులే ముఖ్యమన్నారు. వారు తమ పిల్లల చదువులు గమనిస్తే పిల్లలు ఇంకా బాగా చదవువుతారని, మీ సహకారం ఎప్పటికీ ఉండాలని, తద్వారా విద్యా ప్రమాణాలు పెంచడంలో మా వంతు పాత్ర పోషిస్తామన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో వన భారత్ స్వచ్ఛంద సంస్థ వారి ద్వారా 60 మంది వాలంటీర్లు ప్రతి శనివారం కమ్యూనిటి పార్టిసిపేషన్‌తో పిల్లలకు ఫౌండేషన్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, తద్వారా డ్రాప్ అవుట్స్ తగ్గాయని, పాఠశాలలకు రాని విద్యార్థుల ఇంటికి వాలంటీర్లు వెళ్లి



తల్లిదండ్రులకు చెప్పి తిరిగి పాఠశాలలకు రప్పించడం చేస్తున్నారన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ నెలలో మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు శాతం, స్టడీ మెటీరియల్స్ పరిశీలించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో బుధవారం బోధన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. వాలంటీర్ల సహకారంతో ప్రతి శనివారం కమ్యూనిటి పార్టిసిపేషన్ చేపట్టి ఇంటింటా చదువుల పంట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు, మన బడి మొదటి విడత కింద 12 అంశాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, తొలి మెట్టు కార్యక్రమంలో చాలా ప్రగతి సాధించడం జరిగిందన్నారు. వచ్చే విద్యా సం.రంలో ఇంకా మెరుగైన విద్యాబోధనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, పసులాది లావణ్య శ్రీనివాస్ పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు నిర్వహించవలసిన చర్యల పట్ల మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల మాట్లాడుతూ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రైవేటు స్కూల్స్ గ్రామంలోని పాఠశాలల్లో విద్యాబోధన చాలా బాగుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెస్ రామరాజు పాఠశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలు, విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలను, పాఠశాల సాధించిన ప్రగతిని వివిరించారు. గత జనవరి మాసంలో వంద శాతం పాఠశాలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు, తెలుగులో ఎలాంటి ఉచ్ఛారణ దోషచాలు లేకుంఆ స్పష్టంగా చదవడం పట్ల అభినందనలు అందుకున్నారు. 4వ తరగతి విద్యార్థులు చెట్లు నరకవద్దు అనే సామాజిక స్పృహ కలిగిన స్కిట్టు చాలా చక్కగా అర్ధవంతంగా ప్రదర్శించారు. అనంతరం బోధన పరికరాల ప్రదర్శనను, జిల్లా విద్యాశాఖ నిర్వహించిన కార్యక్రమాల ప్రొఫైల్ ఎవిని వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ నారాయణరెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అండాలు, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఉప సర్పంచు బస్వయ్య, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశం, జిల్లా సైన్స్ అధికారి భరణి, నవభారతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కరుణ్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులున్నారు.

## కరెంటు తీగలు తగిలి గడ్డి లోడుతో వెళ్తున్న డీసీఎం దగ్ధం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



రేగులకుంట నుండి పగిడిపల్లి గ్రామానికి చెందిన రైతు తోటకూరి ఐలయ్య శనివారం డీసీఎంలో గడ్డి కట్టలు తీసుకెళుతుండగా మొరిపిరాల గ్రామం మరిద పొలిమరాజులబావి దగ్గర గడ్డి కట్టల లోడుతో వెళ్తున్న డీసీఎం కరెంటు తీగలకు తగిలి భారీ మంటలు వ్యాప్తి చెంది పూరిగ్గా దగ్ధం అయ్యింది. సుమారుగా గడ్డి విలువ రూ.10వేలు, డీసీఎం విలువ రూ.4లక్షలు ఆస్తి నష్టం జరిగింది. దీనికి సంబంధించి అక్కడ రైతులునూతనంగా రోడ్డు నిర్మాణం చేయడం వల్ల రోడ్డు ఎత్తు పెరిగి పాత స్థంభాల ఎత్తు తగ్గడంతో తీగలు కిందికి అయినవి అని వీటి పైన తక్షణమే చర్య తీసుకుని నూతన స్థంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## అత్యవసర సమయంలో 1908ను ఉపయోగించుకోవాలి

**-మండల ప్రత్యేక అధికారి రమణ**

*గుండాల ప్రభాతవార్త:*




మండలంలోని మసానిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్నేహిత-2 కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమణ పాల్గొని మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని, జన్మనిచ్చిన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, సమాజంలో మంచి పట్ల అవగాహన అవసరమని, అత్యవసర, ఆపద సమయాలల్లో 1098 నెంబర్‌ని ఉపయోగించుకోని రక్షణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జి.శ్రీనివాస్, ఎంపీటీసీ అనిత రవికుమార్, ఎంపీఓ పైళ్ల జనార్ధన్‌రెడ్డి, సీడీపీఓ జ్యోష్న, హెచ్ఎం ఎల్లయ్య, ఐసీడీస సూపర్ వైజర్ యాక్ పాషా, ఏఈఓ భార్గవి, పీఎస్ బాలలక్ష్మి, విద్యాకమిటీ చైర్పర్సన్ పి.ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్స్ వీరలక్ష్మి, వాణి, ఆశ కార్యకర్త రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం అంబేద్కర్ నగర్ కాలనీలో కొద్దిరోజుల క్రితం మల్యాల బాలయ్య మరణించగా శనివారం అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి బిర్ల ఐలయ్య 50 కేజీలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల యూత్ కాంగ్రెస్ శ్రీరాముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బాలయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కేజీల బియ్యం శనివారం అందజేసి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లింగం, వెంకటేష్, కోటయ్య, దాసు, నాని, రమేష్, సదాల్, కృష్ణ, ప్రశాంత్, నాగరాజు, మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పదేళ్ళు పూర్తి చేసుకున్న వావిలాల నేతాజీ స్కౌట్ ట్రూప్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ రాజకీయేతర స్వచ్ఛంధ సంస్థ. ఇది విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఉత్తమ పౌరసత్వ లక్షణాలు పెంపొందించడానికి ఏర్పాటు చేయబడిన సంస్థ అని వావిలాల స్కౌట్ మాస్టర్ అడిగొప్పుల సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్థ 1950 నవంబర్ 7వ తేదిన జవహర్ లాల్ నెహ్రూ, బాబూ జగ్జీవన్ రామ్, కుంజ్రూ మొదలైన జాతీయ నాయకుల చేత ప్రారంభించ బడింది. జాతీయ స్థాయిలో రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ జిల్లా స్థాయిలో కలెక్టర్ ఈ సంస్థకు అధ్యక్షులుగా ఉంటారు. దీని ప్రధాన కార్యాలయం న్యూఢీల్లీలోని ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లో ఉంది. దీనికి కార్యక్రమాలు అన్ని రాష్ట్రాలలో జిల్లాల వారీగా నిర్వహించబడుతాయి. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ లో సభ్యుడైన అడిగొప్పుల సదయ్య 25న జిల్లా ప్రధానోపాధ్యాయులు వావిలాలలో నేతాజీ స్కౌట్ ట్రూప్ పేరుతో



యూనిట్ ప్రారంభించారు. ఈనెల 24వ తారీఖ్‌తో పది సంవత్సరాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ పది సంవత్సరాలకాలంలో సదయ్య ఈ యూనిట్ ద్వారా ఎన్నో సామాజిక అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, స్కౌటింగ్ కార్యక్రమాలు చేయడం జరిగింది. స్కౌట్ మాస్టర్‌గా అడిగొప్పుల సదయ్య 2007లో బేసిక్ శిక్షణ పొంది 2013 లో అడ్వాన్స్ శిక్షణ, 2019 లో హిమాలయ ఉడ్ బ్యాడ్జ్ శిక్షణ, 2020 లో ప్రి అడల్ట్ లీడర్ ట్రైనర్ శిక్షణ పొంది, కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ (స్కౌట్ విభాగం) గా వ్యవహరిస్తున్నారు. నేతాజీ స్కౌట్ ట్రూప్ విద్యార్థులు ఎన్నో స్థానిక, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్యాంపులలో పాల్గొని, ఎన్నో అవార్డులు, ధ్రువపత్రాలు పొందడం జరిగింది. నేతాజీ స్కౌట్ ట్రూప్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలు వరుసగా 25 న నేతాజీ స్కౌట్ ట్రూప్ ప్రారంభం. స్కౌట్ ట్రూప్ కార్యక్రమాలను మూడు రకాలుగా విభజించారు. సామాజిక ఉపయోగ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, స్కౌటింగ్ కార్యక్రమాలు, సామాజికోపయోగ కార్యక్రమాలు, 2013 నుండి ప్రతి సంవత్సరం వావిలాల గ్రామంలో పాన్ గుట్కా, మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వంటి అంశాలపై అవగాహన ర్యాలీలు చేయడం జరుగుతుందని స్కౌట్ మాస్టర్ అడిగొప్పుల సదయ్య తెలిపారు.

## కొండగట్టులో భక్తురాలు పోగొట్టుకున్న చేతి పర్సును అప్పగించిన పోలీసులు

*మల్యాల, ప్రభాత వార్త:*



కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు శనివారం శ్రీ స్వామివారి దర్శనంకు వచ్చిన భద్రాచలం జిల్లా కొత్తగూడెం కు చెందిన భక్తురాలు బాసంశెట్టి వెంకటలక్ష్మి తన భర్త రామ్‌మోహన్ రావుతో కలిసి కొండగట్టుకు వచ్చి దర్శించుకున్న అనంతరం ఆలయ పరిసరాల్లో గాలించి భక్తురాలు పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని వెంటనే సదరు భక్తురాలికి అందజేశారు. భక్తురాలు హ్యాండ్ బ్యాగ్‌లో రెండు తులాల బంగారు చంద్రహారంతో పాటు నగదు రూ. 7311 ఉండగా, పోలీసులు అట్టి పర్సును అందజేయడంతో భక్తురాలు వెంకటలక్ష్మి, రామ్ మోహన్ రావు ఆనందం వ్యక్తం చేశారు.

## కార్యదర్శి వ్యాఖ్యలను ఖండించిన పంచాయతీ పాలకవర్గం

### -- బదిలీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం

*వీణవంక, ప్రభాత వార్త:*



పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్ వ్యాఖ్యలను చల్లూరు సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తీవ్రంగా ఖండిస్తూ అతినిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ..... 45 రోజుల క్రితం విధుల్లో చేరిన అంధుడు మల్లిఖార్జున్ రావు కార్యదర్శి తను చేయాల్సిన పనులు చేయకుండా సోషల్ మీడియాలో తనకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, మండలం చల్లూరు అతిపెద్ద పంచాయతీ చల్లూరు అభివృద్ధిలో మండల అధికారులు, పంచాయతీ పాలకవర్గం సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి చెందుతుందని, కానీ ఇప్పుడున్న కార్యదర్శి అంధుడు కావడంతో చేస్తున్న అభివృద్ధి పనులను చూడడం లేదు. మండలంలో ఉన్న ఏ కార్యదర్శికి లేని ఇబ్బంది, ఇతనికి ఎందుకని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డిపిఓ, ఎంపిడివో లు స్పందించి వెంటనే కార్యదర్శి బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బైరెడ్డి సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు జీవన్, అఖిల్, రవి, సదానందం, నాగేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన రాష్ట్ర చైర్మన్ శ్రీధర్ రెడ్డి

*మల్యాల, ప్రభాత వార్త:*



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మల్యాల మండలం రామన్నపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమం వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రేగుల శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆడిషనల్ కలెక్టర్ మంద మకరందంతో పాటు జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ రెహమాన్, డిప్యూటీ ఈ మనోహర్ రావు, మండల విద్యాధికారి శ్రీనివాస్, తహశీల్దార్ సుజాత, ఎంపిడివో వాసవి, గ్రామ సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు హజురుద్దీన్, విద్య కమిటి చైర్మన్ రవి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే దాసరి ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి వారిని మంత్రిగా చూడాలని వారన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, సర్పంచులు గుండేటి మధు, పల్లె ఓదెలు యాదవ్, కన్వీనర్ డాక్టర్ సతీష్, నాయకులు ఆరెల్లి మొండయ్య, పోతుగంటి రాజు, మేడగోని శ్రీకాంత్ గౌడ్, ఓజ్జ శ్రీనివాస్, తీర్థాల కుమార్, బండారి ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బావిలో వ్యక్తి మృతి

*రామగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త*



మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన మీర్జా మునీర్ బేగ్(42) అనే వ్యక్తి శనివారం ఉదయం మృతి చెందాడు. రామగిరి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన మీర్జా మునీర్ బేగ్ అనే వ్యక్తి హమాలీ చేసుకుంటూ జీవిస్తూ కుటుంభంను పోషించుకునేవారని, అయితే గతంలో కాలు విరగడంతో ఇంటివద్దనే ఉంటున్నాడని తెలిపారు. అయితే ఇతనికి కొంతకాలంగా మూర్ఛ, ఇతర అనారోగ్యాలతో పాటు ఉపాధి చేసే స్థితిలో లేకపోవడంతో ఆర్థికంగా బాధపడుతున్నాడని తెలిపారు. అదే విధంగా శనివారం తెల్లవారు కొడుకు ఆర్బస్ నిద్రలేచి చూసేసరికి తన తండ్రి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులకు తెలిపి అన్ని చోట్ల వేతకడంతో గ్రామ శివారులో గల పంచాయితీ బావిలో దూకి చనిపోయి కనిపించాడని దీంతో కుటుంభ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు రామగిరి పోలీసులు తెలిపారు.

## మళ్ళీ మొదలైన అక్రమ ఇసుక దందా

*రామగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త*



రాగిరి మండలంలోని వివిధ గ్రామాల్లోకి అక్రమ ఇసుక దందా మొదలైంది. రామగిరి మండలం లోని సెంటినరీకాలనీ, తదితర ప్రాంతా ల్లోకి అనుమతులు లేకుండా ట్రాక్టర్లో తరలిస్తున్నారు. అదే విధంగా ఇసుక అవసరం ఉన్న ప్రజల నుంచి అధిక మొత్తంను ఇసుకాసురులు దోచు కుంటు న్నారని, దీనికి సహకా రిస్తున్న పలువురు దళారులకు, కింది స్థాయిలోని సిబ్బందికి నెలవారిగా మామూళ్లను ఇసుకాసురులు ముట్టజెపుతున్నారని, దీంతో ప్రభుత్వం ఆదాయం నిత్యం వేలల్లో పక్కదారి పడుతుందని ప్రజల్లోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఉరివేసుకొని సింగరేణి కార్మికుడు ఆత్మహత్య

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతనకాలనీలో నివాస ముండే సింగరేణి కార్మికుడు శ్రీరాముల వెంకటేశ్వర్లు (40) అనారోగ్య కారణాలతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కళాధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 78 బ్లాక్ 1085 క్వార్టర్‌లో నివాసముండే వెంకటేశ్వర్లు 11ఎ గనిలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడని, మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేటి ఆరోగ్య సదస్సును విజయవంతం చేయండి

### - ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు జయరాజు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:*

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం సంక్షోభంలో పడిందని, చేతులారా కొనితెచ్చుకునే జబ్బులు కొన్ని అయితే, సామాజిక ఆర్థిక పరిస్థితుల వల్ల మరిన్ని వ్యాధులు వెంటాడుతున్నాయని, ప్రముఖ ప్రజాకవి, గాయకుడు, ప్రకృతికవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ జయరాజు తెలిపారు. నేడు కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సదస్సును విజయవంతం చేయాలని ఆయన విడుదల చేసిన ప్రెస్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సరైన ఆరోగ్యం అందించాలని బలమైన కాంక్షతో నేడు కొత్తగూడెంలో, ఆరోగ్య సదస్సును సింగరేణి ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. దీన్ని స్థానికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పశు సంరక్షణకు నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలి

రామగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల్లోని పశు యజమానులు పశుల సంరక్షణకు నట్టల నివారణ మందుల పంపిణీని వినియోగించుకోవాలని మండల పశుసంవర్ధకశాఖ, పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని కల్వచర్ల, లొక్కకేసారం గ్రామాల్లో శనివారం నట్టల నివారణ మందులను పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ పంపిణీ చేపట్టారు. కాగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెండు గ్రామాల సర్పంచులు గంట పద్మ, ఎండీ మంజూర్లు వేర్వురుగా మందుల పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా



సర్పంచులు, పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లోని పశు యజమానులు పశుల సంరక్షణకు నట్టల నివారణ మందుల పంపిణీని సద్వినియోగం చేసుకో వాల న్నారు. పశుసంవర్ధకశాఖ సూచనలతో ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను పశు యజమానులందరూ నట్టల నివారణ మందుల పంపిణీ సమయంలో వినియో గించు కొని పశువులను ఆరోగ్యంగా కాపాడుకో వాలన్నారు. ఈ వేర్వురుగా జరిగిన కార్యక్రమంలో ఎంపిటీసి, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి, ఉప సర్పంచులు వేము కనుకయ్య, ఓదేలు, నారాయణ, మల్లికార్జున్, పలువురు పశుయజమానులు శీలం రాజయ్య, సదయ్య, ఓదేలు, కనుకయ్య, తదితరులున్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డు కోసం గ్రామపంచాయతీల సందర్శన

రాజాపేట ప్రభాతవార్త:



జాతీయ పంచాయతీ అవార్డ్ కి సంబంధించి జాల, రెనికుంట గ్రామాలను జాయింట్ కమిషనర్ నర్సింహులు బృందం శుక్రవారం రాత్రి గ్రామాలను సందర్శించారు. డిపిఓ సునంద, సీఈఓ కృష్ణారెడ్డి, డిఎల్పిఓ కొమ్ము గట్ల యాదగిరి, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, సర్పంచులు గొంటి మధుసూదన్ రెడ్డి, బూరుగు భాగ్యమ్మ, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, ఎంపీఓ దిరనకర్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం లెక్కింపు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని వివిధ హుండీల ఆదాయాన్ని మార్చి 2న గురువారం లెక్కించనున్నట్లు కొండగట్టు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ స్వామివారి ఆలయంలో భక్తులు వివిధ కానుకల రూపేనా హుండీలలో సమర్పించుకున్న ఆదాయాన్ని అధికారుల సమక్షంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను జిల్లా విద్యాధి కారి జనార్ధన్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థుల కొరకై తయారు చేసిన కరదీపికలు అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహణ సందర్భంగా అందించే స్నాక్స్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... విద్యార్థులు కరదీపికలను చదివి పరీక్షలకు సమాయత్తం కావాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సబ్జెక్టు సంబంధించిన విషయాలన్నింటిని అడిగి తెలుసుకున్నారు. మంచి ఫలితాల సాధనలో కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కు శుభాకాంక్షల వెల్లువ

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వివాహ వార్షికో త్స వం సంద ర్భంగా శని వారం మల్యాల మండలం నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు పెద్ద ఎత్తున శుభా కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రవిశంకర్ శనివారం మల్యాల మండలం పర్యటనలో భాగంగా మండల పరిషత్ చేరుకోగా, రవి శంకర్ అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు ఆయనకు బొకేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డితో పాటు మైనార్టీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, యూత్ ఫోరం సభ్యులు కలిసి ఆయనకు వివాహ వార్షికోత్స వ కేక్ కత్తిరించి బొకెలను అందించి స్వీట్లు పంపిణీ చేశారు.

# కూతురు పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో కూతరు పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి )లో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన రహీం తన కూతురు పుట్టిన రోజు పురస్కరించుకుని శివాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి పేద ప్రజలకు అన్నదానం చేశారు. తన కూతురి పుట్టిన రోజు సందర్భంగా పేద ప్రజలకు అన్నం పెట్టి తీర్చడం వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నియంత పాలనను అంతం చేయాలి

## మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనను అంతం చేయాలని మాజీ పార్లమెంటు సభ్యులు,జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ వివేక్ వెంకటస్వామి అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్లో వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కెసిఆర్ ఎనిమిది ఏండ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని,అప్పుల తెలంగాణగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్రూం ఇండ్లు,నిరుద్యోగ భృతి,తదితర హామీలు గాలికి వదిలారని వివేక్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఎరువులు అందజేస్తున్నదని,గ్రామాల అభివృద్ధి నేరుగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో నెంబర్వన్ భారత ప్రధానిగా నరేంద్రమోదీ పేరు తెచ్చుకున్నారని,అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. తెలంంగాణలో రాక్షస పాలన పోవాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ,గాజుల మల్లేషం,కాదె సూర్యనారాయణ, గుంత సంతోష్,తంగెళ్లపెల్లి చక్రపాణి,కొమ్ము రాంబాబు, న్యాతరి మల్లేషం,రాయిల్ల రాజు,గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు సాధించిన రాధకు సన్మానం

రామగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజి-సతీమణి రాధ (క్రీడాకారురాలు) నాలుగు పథకాలు సాధించింది. ఈక్రమంలో ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు శనివారం శాలువాతో సన్మానించి అభినందించారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థ ఓసిపి1లో ఉద్యోగిగా కాంటేవాడ బుగ్గాజి సేఫ్టీ విభాగంలో పని చేస్తున్నాడు. ఈయన సతీమణి రాధ క్రీడాకారురాలు ఈనెల 16నా హర్యానాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథెటిక్స్లో ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంది. ఈక్రమంలో కాంటేవాడ రాధ 400మీటర్ల రిలే పరుగు పందెంలో స్వర్ణ పథకంతో పాటు 1600, 200, 100రిలే పరుగు పందాల్లో తన ప్రతిభను కనబర్చి రజిత మొత్తం నాలుగు పథకాలను సాధించింది. విషయం తెలుసుకున్న ఆర్జీ3 జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు ఓసిపి1లో పని చేస్తున్న కాంటేవాడ బుగ్గాజి-సతీమణి రాధను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, డివైపీఎంలు ఎం.రవీందర్రెడ్డి, కావూరి మారుతి, సీనియర్ పీఓ డి.నాగేశ్వర్రావు, ఆర్.రాజేశ్వరి, శ్యామల, రమ్య, తదితరులున్నారు.

# మహిళా శక్తి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో శనివారం రోజున జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ప్రత్యేకంగా తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా శక్తి కేంద్రం కరీంనగర్ జిల్లా వెల్ఫేర్ కోఆర్డినేటర్ చిట్టంపల్లి శైలజ పాల్గొని మాట్లాడుతూ మోడల్ స్కూల్కు తమ పిల్లలను పంపే తల్లిదండ్రులు వారిపై ఎల్లప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, వాళ్ళు వేసుకునే డ్రెస్సులు, చెప్పులు, హెయిర్ స్టైల్ తదితర విషయాల్ని గమనించాలని, వారి దైనందిన చర్యను జాగ్రత్తగా పరిశీలిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. అలాగే పిల్లల చెడు అలవాట్లను దూరం చేసి, వారితో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ అరుణ్కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఏరియా జీఎం

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:

రుద్రంపూర్లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్లో గుడిపూడి అభిలాష్ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన అభిలాలష్ మెమోరియల్ క్రికెట్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్లు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఎస్ఎస్వో రమణారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాటిటీగా తీర్చిదిద్దుతా

## .పట్టణంలో మౌలిక సదుపాల కల్పనకు కృషి



*దేవరకొండ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:*

దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని 1వ వార్డులో రూ.కోటితో చేపడుతున్న స్మశానవాటి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా ఆయన మా ట్లాడుతూ పట్టణాల రూ పురేఖలు మార్చి ప్రజల జీవతాలలోగుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్ర భుత్వ లక్ష్యమని అ న్నారు.దేశంలో ఎ క్క డా లేనివిదంగాతెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతూ దేశానికే దిక్సూచి మారిందన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పట్టణాలలో మౌళిక వసతులు మెరుగుపరచడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే ధృడ సంకల్పంతో పట్టణ ప్రగతి,హరితా హారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజా సంక్షేమ విషయంలో రాజి పడే ప్రసక్తిలేదన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని,మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటి మంచినీరు అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిదంగా పట్టణంలో ఆహ్లాదాన్నిపెంచేలా మినీ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీల జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.రాష్ట్రంలో అన్ని పట్టణాలను అభిఆవృధినద చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. పట్టణంలో పారిశుధ్యంకై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉచితవిద్యుత్, రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి,షాదీముబారక్, ఆసరాపెన్షన్లు, అమ్మఒడి, కెసిఆర్‌కిట్,దళితబంధు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ్మా, వైస్ చైర్మన్ రహత్అలీ,బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు హన్మంత్ వెంకటేష్‌గౌడ్, పొన్నబోయిన భూదేవి సైదులు, విరమొని అంజిగౌడ్, మూడవత్ జయప్రకాష్ నారాయణ,మహ్మద్ రైస్,బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్, పల్లెపు అశోక్, చిత్రం ప్రదీప్, కమీషనర్ వెంకటయ్య,ఏఈ రాజు, మురళి,పవన్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



ఆరోగ్య తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి వైద్యం ప్రజల ముంగిటికి తెచ్చామన్నారు. వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు అందించే చికిత్స పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచామన్నారు. ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు, సిబ్బంది పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.హాజరైన వైద్య సిబ్బంది అందరికీ మల్లన్న కానుక అందజేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం, డిప్యూటీ డిఎంహెచ్‌వో నిరంజన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపిపిలు చింతా కవితారెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, సుదర్శన్, సైదులు, మధుబాబు, డాక్టర్ చంద్రశేఖర్, చందు నాగేశ్వరరావు, తొగరు రమేష్, ఎలకా నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కల్లూరి పద్మ., మేదర లలిత, శ్రవణ్, వెంకట్, మామిడి రామారావు, రమా శ్రీనివాస్, ఖాజా, నాయకులు తుమ్మలపల్లి భాస్కర్, సత్యనారాయ శ్రీనివాసరావు, సంపెట ఉపేందర్, దేవమణి, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము రేపుతున్నారు... అనారోగ్యానికి కారణమవుతున్నారు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



మండలంలోని వెలిమినేడు గ్రామ జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలోని ఎంపీఎల్ స్టీల్ పరిశ్రమ వరకు పలు చోట్ల గుంతలు పడి ప్రమాదకరంగా మారడంతో పాటు దుమ్ము, ధూళి వస్తుండడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా వేబ్రిడ్జితో పాటు పలు పరిశ్రమలకు చెందిన వందల సంఖ్యలో భారీ వాహనాలు నిత్యం అధిక లోడుతో రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో బీటీ రోడ్డు దెబ్బతిని గుంతలు పడడమే కాకుండా దుమ్ము, ధూళి ఎగిసిపడడంతో వాహనదారులు ఊపిరాడక ఉక్కిరిబికి 2రి అవుతున్నారు. సైడ్ బర్మ్‌లు సైతం సరిగా లేకపోవడంతో ఎదురుగా మరో వాహనం వస్తే కిందకు దిగే పరిస్థితి లేక ది ్వచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వేబ్రిడ్జి, పరిశ్రమలకు వచ్చే వాహనాలతో పాటు ఇటీవల ఓ రసాయన పరిశ్రమకు టిప్పర్లు, ట్రాక్టర్లతో భారీ ఎత్తున వేలాది టన్నుల మట్టిని తరలించారు. అలాగే మరో పరిశ్రమకు నిత్యం బొగ్గుపొడి లోడుతో ట్రాక్టర్లు వస్తుండడంతో ఆ ప్రాంతం నల్లని దుమ్ముతో నిండిపోతుంది. ఆ సమయంలో రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారుల కళ్లల్లో పడడంతో కంటి సమస్యల బారిన పడుతున్నారు. ఆ రోడ్డుపై ఇసుక, మట్టి, మరికొంత దూరంలో బొగ్గుపొడి పేరుకుపోవడంతో వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము, ధూళి తీవ్రంగా ఎగిసిపడుతుంది. దీంతో వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడడమే కాకుండా శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. పలువురు ది ్వచక్రవాహనదారులు అదుపు తప్పి కిందపడ్డ ఘటనలు ఉన్నాయి. దుమ్ము రేగకుండా ఆయా యాజామాన్యాలు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కానీ ఇవి కంటటి తుడుపు చర్యలేనని ఈ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టి, పరిమితికి మించి బరువుతో వచ్చే వాహనాలు తిరగకుండా చేస్తేనే సమస్య తీరుతుందని స్థానికులు కోరుతున్నారు.

# రూ. 40 లక్షల విలువ గల సామాగ్రి దొంగిలించిన ముగ్గురు

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

జిల్లాలో పలు సెల్ టవర్‌లలో రూ. 40 లక్షల విలువ గల ఆర్ఆర్‌యు, బేస్ బాండ్, కేబుల్‌లను దొంగిలించే ఘరానా ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 20వ తేదీన కృష్ణమానస కాలనీ వద్ద, ఐలాపురం, శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న ఎయిర్‌టెల్ సెల్‌టవర్‌లలలో బేస్ బాండ్, ఆర్ఆర్‌యులను దొంగిలించిన విషయంలో సదరు సెల్ టవర్ ఇంచార్జి ఫిర్యాధు మేరకు ఎస్ఐ రెండు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ధీరావత్ తండాకు చెందిన ధీరావత్ నవీన్, ధనావత్ కృష్ణ, ధీరావత్ మోహన్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా వీరంతా గత 4–5 సంవత్సరాలుగా సెల్ టవర్‌లలో పనిచేస్తూ సెల్ టవర్‌ల గురించి పూర్తి అవగాహన కలిగి ఉన్నారని, సెల్ టవర్‌లో ఉండే ప్రతి ఆపరేటింగ్ సిస్టమ్ గురించి తెలిసి ఉండి, వాటి విలువ కూడా అవగాహన ఉన్నారన్నారు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో వాటిని గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళల్లో సెల్‌టవర్‌లోకి ప్రవేశించి బిబియు, ఆర్ఆర్‌యు, కేబుల్‌లను దొంగతన ం చేసి హైద్రాబాద్‌లో ఇట్టి పరికరాల వ్యాపారం చేసే మహ్మద్ జహంగీర్, రజనీకాంత్‌లకు అమ్మి డబ్బు సంపాదిస్తున్నారన్నారు. గతంలో వీరిపై జిల్లాలోని మిర్యాలగూడ, త్రిపురారం, వేములపల్లి, మాడ్గులపల్లి, నిడమనూరు, తిరుమలగిరి సాగర్, పెద్దవూర, కొండ మల్లేపల్లి, దేవరకొండ, చింతపల్లి, నేరేడుగొమ్మ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కూడా సెల్ టవర్ దొంగతనాలపై కేసులు కూడా నమోదు అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 10 మండలాల్లో ఎయిర్‌టెల్, జియో, బిఎస్ఎన్ఎల్ టవర్‌లలో సుమారు 11కు పైగా బేస్‌బాండ్‌లను, 6 ఆర్ఆర్‌యులను, కేబల్ వైర్లు, బ్యాటరీలను దొంగిలించినట్లు నిందితులు తెలిపారన్నారు. నిందితుల వద్ద నుండి నేరాలకు ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకోగా వ్యాపారులు జహంగీర్, రజనీకాంత్‌లు పరారీలో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కేసును చేధించిన మిర్యాలగూడ రూరల్ పోలీసులను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరసింహులు. సుధీర్‌కుమార్, సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్, రాజారాం, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దస్రు, అక్బర్, గోపిలు ఉన్నారు.



